

కుటుంబ సంబంధాలను మెరు గు పరచడానికి, వాటిని సరిదిద్దడానికి ప్రయత్నించవద్దు. అపార్థాలను స రిదిద్దడానికి ప్రయత్నించవద్దు, వా టిని విస్మరించండి. వివరించండి మ రియు వదిలివేయండి, ముందుకు సాగండి, కూర్చోవద్దు, "మీరు ఎం దుకు అలా చేసారు, ఎందుకు న న్ను ప్రేమించడం లేదన్నారు అన్ని చెత్త సమయం వృధా, మనం చా లా భావోద్వేగ చెత్త.మనం వాట న్నింటినీ విసిరివేసి పూర్తి ఉత్సా హంతో ముందుకు సాగాలి. ఎవరై నా ఉత్సాహం లేకపోవడాన్ని చూ స్తే, ఉత్సాహాన్ని పెంచుకోవాలి, ప్ర జలపై ఫిర్యాదు చేయకూడదు, స్ప ష్టత అడగవద్దు. కుటుంబ సంబం ధాలను మెరుగుపరచడానికి మీరు చేయవలసిన 2 విషయాలు, ఫిర్యా దులు లేవు, స్పష్టత లేదు, అర్థం చే సుకోండి. ప్రజల నుండి స్పష్టత అ డగడం మూర్ఖత్వం మరియు ప్ర జలు మిమ్మల్ని అర్థం చేసుకునేలా స్పష్టత ఇవ్వడం మరొక మూర్ఖత్వం. ఈ రెండు మార్గాలు పనిచే యవు, ఉత్తమ మార్గం ముందుకు సాగడం.

- గురు దేవ్ శ్రీ శ్రీ రవి శంకర్ జీ


# ప్రజా దీవెన

సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

నల్లగొండ | సంపుటి : 10 | సంచిక : 296 | సోమవారం | 18 ఆగస్టు 2025 | పేజీలు : 04 వెల ₹5




## ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా రాధాకృష్ణన్

ప్రస్తుతం మహారాష్ట్ర గవర్నర్‌గా సేవలు

భాజపా పార్లమెంటరీ బోర్డు భేటీలో ఖరారు

ప్రకటించిన బీజేపీ జాతీయ అధ్య క్షుడు నడ్డా

స్వయంసేవక్గా ప్రజాజీవితానికి నాంది

తమిళనాడు నుంచి రెండుసార్లు ఎంపీగా ఎన్నిక

తెలంగాణ, జార్ఖండ్‌కు గవర్నర్గా అనుభవం

3



# విపక్షాల వింతవింత వికృత విన్యాసాలు

## గత పాలకులు ఢిల్లీ నగరాన్ని చెత్తగా మార్చారు

ఉత్తమ నగరంగా నేను తీర్చిదిద్దుతా

దేశ రాజధాని నగరంగా ప్రజలు గర్వించేలా చేస్తా

రూ.11 వేల కోట్ల విలువైన ప్రాజెక్టులు ప్రారంభించిన ప్రధాని మోడీ

3

రాజ్యాంగాన్ని అణగదొక్కిన కొందరు వ్యక్తులు ప్రస్తుతం దానితో గంతులు వేస్తున్నారని ప్రధాని నరేంద్ర మోడీ పరోక్షంగా విపక్షాలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఆదివారం దేశరాజధాని రోహిణిలో దాదాపు రూ.11 వేల కోట్ల విలువైన రెండు ప్రధాన జాతీయ రహదారి ప్రాజెక్టులను ప్రారంభించారు.



ఊహలప్రపంచం

## ఫ్యూచర్ నగరం

ఫార్మాసిటీ భూములను కుటుంబ సభ్యులు, స్నేహితుల కోసం వాడుకోవాలనే రేవంత్ కోరిక నెరవేరదు: కేటీఆర్

రియల్టీ కోసం వాడలేరని అసెంబ్లీలోనే హెచ్చరించిన!

విజన్ లేని సర్కారు వల్ల ప్రజాధనం వృథా అయ్యింది

ప్రభుత్వానికి వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

.. వివరాలు 2లో



ఢిల్లీలో శుభాన్షు శుక్లాకు

## ఘన స్వాగతం

నేడు ప్రధాని మోదీని కలవనున్న శుక్లా

.. వివరాలు 3లో

స్థానికంలో బీసీ రిజర్వేషన్లు

# ఫస్ట్ పార్టీలో అమలుపై కసరత్తు

## 23న టీపీసీసీ పీఏసీ భేటీ



మహేశ్‌గౌడ్, పొన్నంతో సీఎం రేవంత్ సమావేశంలో నిర్ణయం

42%పై పార్టీ పరంగా భేటీలో తీర్మానం

ఆ తర్వాత ప్రభుత్వ పరంగా ముందుకు

**స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రభుత్వం వీలున్న అన్ని అవకాశాలనూ పరిశీలిస్తోంది. ఈ అంశంపై చర్చించేందుకు టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) ఈ నెల 23న సమావేశం కానుంది.**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** గాంధీభవన్‌లో జరగనున్న ఈ భేటీలో ప్రధానంగా ఈ అంశంపైనే చర్చించి.. పార్టీ పరంగా నిర్ణయానికి రానున్నారు. అనంతరం దానికి అనుగుణంగా రాష్ట్ర మంత్రివర్గంలో సమీక్షించి.. ప్రభుత్వపరంగా నిర్ణయం తీసుకోనున్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తూ అసెంబ్లీ ఆమోదించిన బిల్లు, పంచాయతీరాజ్ ఎన్నికల్లో

మిగతా 2 లో

## ఆధారాలు ఉంటే చూపాలి లేదంటే క్షమాపణలు చెప్పాలి

### ఓట్ల చోరీ ఆరోపణతో భారీ కుట్ర!



రాజకీయ లబ్ధి వారి లక్ష్యం

ఈసీ భుజాలపై తుపాకీ పెట్టి డ్రామాలు

ప్రజాస్వామ్య వ్యవస్థలపై ఇది పెనుదాడి

అన్ని వర్గాల ఓటర్లకు ఎలక్షన్ కమిషన్ గోడ వలె అండ

సూర్యుడు ఎల్లప్పుడూ తూర్పునే ఉదయిస్తాడు

పదేపదే ఆరోపిస్తే అబద్ధం నిజమవుతుందా?

రాహుల్ వారంలోగా అఫిడవిట్ ఇవ్వాలి..

లేదా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి

విలేకరుల సమావేశంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్

4

## సమన్యాయం పాటించాలి వారికో నీతి..మాకో నీతా

### అఫిడవిట్ అడగడానికి నేనే దొరికానా?!

### బీజేపీ నేతలను ఎందుకు అడగరు?



**ఈసీని నిలదీసిన కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ**

ఓటు దొంగలను పట్టుకుంటాం

ఒక వ్యక్తికి ఒకే ఓటు.. అది పేదోడి ఆస్తి

ఈసీ మాయాజాలంతో కొత్త ఓటర్ల సృష్టి

బీహార్ లో ఓట్ అధికార్ యాత్రను ప్రారంభించిన రాహుల్ గాంధీ

దొంగలను తొలగించండి.. బీజేపీని తరిమికొట్టండి

మోడీ పదవిలో ఉన్నంతవరకు ప్రజల ఓట్లకు భద్రత ఉండదు

ప్రధానిపై కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ధ్వజం

4



కాళేశ్వరం మోటార్లు ఆన్ చేస్తారా

## చేయమంటారా

### కాళేశ్వరం మోటార్లు పాడయ్యేలా కుట్రలు

కాళేశ్వరంపై అబద్ధపు ప్రచారాలను కప్పిపుచ్చుకొనేందుకు ప్రభుత్వం కుట్ర

వరద నీటిని ఒడిసిపట్టకుండా వృథాగా సముద్రంలోకి వదిలేస్తున్నారు

ఎస్సారెస్పీలోకి నీళ్లొస్తున్నా మిడ్‌మానేరు, ఎల్‌ఎండీ ఎందుకు నింపట్లేదు?

రైతుల్ని గోసపెడ్తరా?: మాజీ మంత్రి హరీశ్‌రావు ధ్వజం

2

ముగింపులో యుద్ధం

## ప్రయత్నాలు ముమ్మరం

22న ట్రంప్, పుతిన్, జెలెన్స్కీ భేటీ!



.. వివరాలు 3లో



వాటాలు తేలాకే

## బనకచర్ల

వరద జలాలపై ఇరు రాష్ట్రాల వాటా తేలాలి

ఏపీలోనూ కాంగ్రెస్ బలపడుతోంది

విశాఖ పర్యటనలో తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

2

# స్థానికంలో బీసీ రిజర్వేషన్లు ఫస్ట్ పార్టీలో అమలుపై కసరత్తు

మొదటి పేజీ తరువాయి



రిజర్వేషన్లపై ఉన్న పరిమితిని ఎత్తివేస్తూ తీసుకువచ్చిన ఆర్డినెన్సు రెండూ కేంద్ర ప్రభుత్వం వద్ద పరిశీలనలో ఉన్న విషయం తెలిసిందే. అయితే నెలలు గడుస్తున్నా వీటిపై కేంద్రం ఎలాంటి నిర్ణయమూ తీసుకోకపోవడంతో అసెంబ్లీలో తీర్మానం ద్వారా జీవో తీసుకువస్తే ఎలా ఉంటుందన్నదానిపై న్యాయ నిపుణులతో రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు సమీక్షిస్తున్నారు. లేదా స్థానిక ఎన్నికల్లో పార్టీ పరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించి ముందుకు వెళ్లాలన్న అంశంపైనా పరిశీలన జరుగుతోంది. ఈ అంశాలపై చర్చించేందుకు పీఏసీ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ భేటీలో నిర్ణయించారు. అయితే రాష్ట్రంలో కురుస్తున్న వర్షాల కారణంగా ఈ భేటీ వాయిదా పడుతూ వచ్చింది. కాగా, సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం మహేశ్‌గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్‌లతో తన నివాసంలో సమావేశమయ్యారు. ఈ నెల 23న సాయంత్రం 5 గంటలకు టీపీసీసీ పీఏసీ సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. స్థానిక ఎన్నికలు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతోపాటు సంస్థాగతంగా పార్టీ నిర్మాణంపైనా పీఏసీ భేటీలో చర్చించనున్నారు. అనంతరం ఒకటి, రెండు రోజుల తరువాత బీసీ రిజర్వేషన్లు, కాళేశ్వరంపై పీసీ ఘోష్ కమిషన్ నివేదిక, అసెంబ్లీ సమావేశాల నిర్వహణ తదితర అంశాలపై క్యాబినెట్ భేటీ జరగనుంది. పీఏసీలో తీసుకున్న నిర్ణయాల ఆధారంగా.. బీసీ రిజర్వేషన్లపై క్యాబినెట్ ఒక నిర్ణయానికి రానుంది. ఇదిలా ఉండగా ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డితో కాంగ్రెస్ సీనియర్ నేత వి.హన్మంతరావు కూడా సమావేశమయ్యారు. ఈ నెల 22న శాలిగౌరారం మండలం వల్లాల గ్రామంలో అమరవీరుల స్మారక స్తూపం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా ముఖ్యమంత్రిని ఆహ్వానించారు.

# 21న ఓయూలో హాస్టల్ భవనాలను.. ప్రారంభించనున్న సీఎం రేవంత్‌రెడ్డి

## ఆ హెూదాలో ఓయూలో ప్రసంగించనున్న తొలిసీఎం

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** ఉస్మానియా యూనివర్సిటీలో 1,200 మంది విద్యార్థులకు వసతి కల్పించే విధంగా రూ. 80 కోట్ల వ్యయంతో నిర్మించిన రెండు హాస్టల్ భవనాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. ఈమేరకు ఓయూ ఉప కులపతి ప్రొ. కుమార్ మొలుగరం, ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొ. సి కాశీం ఆదివారం సీఎం నివాసంలో ఆయన్ను కలిసి ఆగస్టు 21న జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావాలని ఆహ్వానించారు. ఇరవై ఏళ్ల కాలంలో ఓయూలోకి ముఖ్యమంత్రి హెూదాలో వచ్చి ప్రసంగించనున్న తొలి సీఎం రేవంత్ రెడ్డినే అని వారు చెప్పారు. అదే రోజు ఓయూలోని ఠాగూర్ ఆడిటోరియంలో ప్రొఫెసర్లను, విద్యార్థులను ఉద్దేశించి "తెలంగాణ విద్యా రంగంలో రావాల్సిన మార్పులు, ప్రభుత్వ ప్రణాళిక" అనే అంశం మీద సీఎం ప్రసంగించనున్నారు.

అదేవిధంగా గిరిజన సంక్షేమ శాఖ ఆర్థిక సహాయంతో మరో 300 మంది విద్యార్థులకు వసతి కల్పించే రెండు కొత్త హాస్టళ్ల నిర్మాణాలకు సీఎం చేతుల మీదుగా శంకుస్థాపన జరగనుంది. దాంతో పాటు ఈ కార్యక్రమంలో "సీఎం రీసెర్చ్ ఫెలో షిప్" అనే పథకాన్ని ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు.

# కాళేశ్వరం మోటార్లు ఆన్ చేస్తారా చేయమంటారా

**కాళేశ్వరం మోటార్లు పాడయ్యేలా కుట్రలు**

**ఎస్సారెస్పీలోకి నీళ్లొస్తున్నా మిడ్‌మానేరు, ఎల్ఎండీ ఎందుకు నింపట్లేదు?**

**రైతుల్ని గోసపెడ్తరా?: హరీశ్ ధ్వజం**



**ప్రజా దీవెన, సిద్దిపేట :** కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందనే అబద్ధపు ప్రచారాన్ని కప్పిపుచ్చుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని.. గోదావరిలో వరద జలాలను ఒడిసిపట్టకుండా, వృథాగా సముద్రంలోకి వదిలేస్తోందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయాల కోసం రైతులపై పగ తీర్చుకుంటోందని వ్యాఖ్యానించారు. ఎల్లంపల్లికి భారీగా వరద వస్తోందని, మోటార్లు ఆన్ చేస్తే నీళ్లు మిడ్‌మానేరులోకి వచ్చిపడతాయని.. అయినా ప్రభుత్వం మోటార్లు ఆన్ చేయడం లేదని చెప్పారు. 'మోటార్లు మీరు ఆన్ చేస్తారా? లేక వేలాది మంది రైతులతో కలసి వచ్చి మేమే మోటార్లు ఆన్ చేయాలా?' అని నిలదీశారు. ఆదివారం సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. "ఎల్లంపల్లి ప్రాజెక్టుకు 62వేల క్యూసెక్కుల వరద వస్తోంది. కడెం ప్రాజెక్టు నుంచి లక్షన్నర క్యూసెక్కుల వరద ఎల్లంపల్లికి వస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టులోని గాయత్రి పంపుహౌస్, నంది మేడారంలో మోటార్లు స్విచాన్ చేస్తే రోజుకు రెండు టీఎంసీల నీళ్లు వచ్చి మిడ్ మానేరులో పడతాయి. వారం కిందటే మంత్రి ఉత్తమ్‌కు దీనిపై లేఖ రాశాం. అన్నపూర్ణ, రంగనాయకసాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్, బస్వాపూర్ రిజర్వాయర్లు, చెరువులు ఖాళీగా ఉన్నాయని.. వరద నీటిని ఎత్తిపోసి నింపాలని కోరాం. కానీ స్పందన లేదు. మోటార్లు ఆన్ చేయకుండా నీళ్లన్నీ సముద్రంలోకి వదులుతున్నారు" అని హరీశ్‌రావు మండిపడ్డారు. వానలు సరిగా లేక రాష్ట్రంలోని పలు జిల్లాల్లో చెరువులు నిండలేదని, గోదావరి పరీవాహక ప్రాంతాల్లో రిజర్వాయర్లు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. ఇప్పటికైనా చిల్లర రాజకీయాలు మానుకుని, వరద నీటిని ఒడిసిపట్టాలన్నారు. "కాళేశ్వరం ప్రాజెక్టు కూలిందని చెప్పిన అబద్ధాన్ని కప్పిపుచ్చుకోవడానికి మోటార్లను ఆన్ చేయడం లేదా? కృష్ణా ప్రాజెక్టులకు వరదలతో ఉచితంగా జల విద్యుత్తు అందుతోంది. దానితో మోటార్లు నడిపించి రిజర్వాయర్లు నింపడానికి రేవంత్‌రెడ్డికి, ఉత్తమ్‌కు ఏం అడ్డం వచ్చింది? మిడ్ మానేరు, ఎల్ఎండీ ఖాళీగా ఉన్నాయి. ఎస్సారెస్పీలోకి వరద వస్తున్నా వరద కాలువ తెరిచి వాటిలోకి నీళ్లు ఎందుకు వదలడం లేదు?" అని హరీశ్‌రావు నిలదీశారు. రిజర్వాయర్లన్నీ నింపితే యాసంగిలో లక్షల ఎకరాల్లో పంటలు పండుతాయని చెప్పారు.

### మోటార్లు పాడయ్యేలా కుట్ర!

కాళేశ్వరం ప్రాజెక్టు మోటార్ల నిర్వహణలో ప్రభుత్వం కుట్ర చేస్తోందని.. వాటిని తరచూ ఆన్, ఆఫ్ చేస్తూపోతే పాడైపోయి వేల కోట్ల నష్టం వస్తుందని హరీశ్‌రావు ఆరోపించారు. బీహెచ్ఈఎల్ సంస్థ కూడా దీనిపై ప్రభుత్వాన్ని హెచ్చరించిందని చెప్పారు. మోటర్లు పాడైపోయేలా చేసి బీఆర్ఎసను బద్నాం చేయాలని చూస్తున్నారా? అని ప్రశ్నించారు. తాను అవగాహనతోనే ఈ విషయం చెబుతున్నానన్నారు.

# ఊహాలప్రపంచం ఫ్యూచర్ నగరం

**ఫార్మాసిటీ భూములను కుటుంబ సభ్యులు, స్నేహితుల కోసం వాడుకోవాలనే రేవంత్ కోరిక నెరవేరదు: కేటీఆర్**

**రియల్టీ కోసం వాడలేరని అసెంబ్లీలోనే హెచ్చరించిన!**

**విజన్ లేని సర్కారు వల్ల ప్రజాధనం వృథా అయ్యింది**

**వేల కోట్ల రూపాయల ఫార్మాసిటీ పెట్టుబడులు వెనకి**

**యువతకు లక్షల ఉద్యోగాలు రాకుండా పోయినయ్**

**ఫార్మాసిటీ భూములపై ప్రభుత్వం స్పష్టతను ఇవ్వాలి**

**లేనిపక్షంలో రైతుల తరపున బీఆర్ఎస్ ఉద్యమం**

**ప్రభుత్వానికి వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరిక**



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పదేపదే చెప్పిన ఊహాజనిత ఫ్యూచర్‌సిటీకి భవిష్యత్తు లేదని బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు పేర్కొన్నారు. తన కుటుంబసభ్యులు, స్నేహితుల ప్రయోజనాల కోసం హైదరాబాద్ ఫార్మాసిటీ భూముల్లో రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేయాలనే రేవంత్‌రెడ్డి ఆకాంక్ష నెరవేరబోదని హెచ్చరించారు. ఫార్మాసిటీ భూముల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై కేటీఆర్ ఆదివారం ఒక ప్రకటనలో తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి విజన్ లేని నాయకుడని, ఆయన తీసుకుంటున్న నిర్ణయాల వల్ల ప్రజాధనం వృథా అవుతున్నదని ఆరోపించారు. ఫార్మాసిటీ కోసం భూములిచ్చిన రైతులు మోసపోయారని ఆవేదన వ్యక్తంచేశారు.

### ఫ్యూచర్‌సిటీ ఊహాజనిత ప్రాజెక్టు

కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఫార్మాసిటీ ప్రాజెక్టును రద్దు చేసి, దాని స్థానంలో ఫ్యూచర్‌సిటీ అనే అవాస్తవ, ఊహాజనిత ప్రాజెక్టును ప్రవేశపెట్టారని కేటీఆర్ దుయ్యబట్టారు. నిర్లక్ష్య నాయకుడు రాష్ట్రాన్ని పాలిస్తే ఏమవుతుందో చెప్పడానికి ఫ్యూచర్‌సిటీ అనే ప్రచారం ఒక ఉదాహరణ అని పేర్కొన్నారు. భూసేకరణ చట్టం-2013 ప్రకారం.. ఒక నిర్దిష్ట ప్రజాప్రయోజనం కోసం సేకరించిన భూమిని ఇతరుల ప్రయోజనం కోసం రియల్‌ఎస్టేట్ ప్రాజెక్టులకు మళ్లించడం సాధ్యం కాదని స్పష్టంచేశారు. ఈ చట్టాన్ని ఉటంకిస్తూ, తాను రెండేండ్ల క్రితమే అసెంబ్లీలో ఈ విషయంపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించానని గుర్తుచేశారు. అయినా, రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వందల కోట్ల రూపాయలు పీఆర్ కోసం ఖర్చు చేసి, ఇప్పుడు తీవ్రమైన న్యాయపరమైన అడ్డంకులను ఎదుర్కొంటున్నదని, చివరికి అధికారులు కూడా దీనిని అంగీకరిస్తున్నారని తెలిపారు.

### ఫార్మా భూములను రియల్‌ఎస్టేట్‌కు మళ్లించే యత్నం

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 56 గ్రామాల పరిధిలో హైదరాబాద్ ఫార్మాసిటీ ఏర్పాటు కోసం 20వేల ఎకరాలతో ప్రతిపాదనలను తయారుచేసినట్టు కేటీఆర్ గుర్తుచేశారు. స్థానిక రైతులు రాష్ట్ర ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి వచ్చి తమ భూములను ఇచ్చారని తెలిపారు. కొంతమంది తమ భూములు ఇవ్వడంపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తే, కాంగ్రెస్ పార్టీ మాత్రం అధికారంలోకి రాగానే హైదరాబాద్ ఫార్మాసిటీ కోసం సేకరించిన ప్రతి ఎకరాన్ని తిరిగి రైతన్నలకు ఇస్తామని హామీలు ఇచ్చిందని చెప్పారు. కానీ, ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి కుటుంబసభ్యులు, స్నేహితుల కోసం అవే భూముల్లో రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేస్తూ వారిని నిండా మోసం చేసిందని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు.

రైతన్నలు ఫార్మా కంపెనీల కోసం కేటాయించిన భూముల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని పేర్కొన్నారు. ఫార్మాసిటీ ప్రాజెక్టు కోసం గత ప్రభుత్వం కోట్లాది రూపాయల ప్రజాధనంతో మౌలిక వసతుల కల్పనను ప్రారంభించినా, రేవంత్‌రెడ్డి ప్రభుత్వం దానిని పకనపెట్టి, ఇప్పుడు ఫ్యూచర్‌సిటీ పేరుతో భూములను అక్రమంగా రియల్‌ఎస్టేట్‌కు మళ్లించే ప్రయత్నం చేస్తున్నదని ఆరోపించారు. ప్రభుత్వ చర్యలు ప్రజా ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్నాయని, దీనివల్ల ప్రజలు, ముఖ్యంగా రైతులు నష్టపోతారని హెచ్చరించారు. ఈ మొత్తం వ్యవహారంపై ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రజలకు, రైతులకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన పోరాడుతుందని హెచ్చరించారు.

## ఎన్నికల సంఘమా? ఎన్డీఏకు అనుబంధమా?.. ఎలక్షన్ కమిషన్‌ను ప్రక్షాళన చేయాలి

**సీఈసీ సమాధానాలు వింటే ప్రశ్నలే మిగిలాయి**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

'ప్రధాన ఎన్నికల కమిషనర్ నిర్వహించిన మీడియా సమావేశంలో సమాధానాల కంటే ఎక్కువగా ప్రశ్నలే ఉత్పన్నమవుతున్నాయి. సమస్యల పరిష్కారానికి బదులు సాకులు చెప్పారు' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన ఎన్నికల సంఘం ఎన్డీఏ ప్రభుత్వానికి అనుబంధంగా పనిచేస్తున్నదని ధ్వజమెత్తారు. ఎట్టిపరిస్థితుల్లో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణతోపాటు ఎలక్షన్ కమిషన్‌ను ప్రక్షాళన చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితాలోని లోపాలను అంగీకరించినప్పుడు, ఎన్నికల సంఘం తన నిర్లక్ష్యాన్ని కూడా ఒప్పుకోవాల్సిన అవసరం లేదా? అని ప్రశ్నించారు.

ఓటర్ జాబితాను సవరించడమే కాదు.. ఎలక్షన్ కమిషన్ నియామక ప్రక్రియనే సమూలంగా మార్చాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. మన దేశాన్ని ఎప్పటికీ ప్రజాస్వామ్య దేశంగా పిలుచుకోవాలంటే ఎన్నికల వ్యవస్థను మార్చుకోవాల్సిందేనని స్పష్టంచేశారు. ఎన్నికల కమిషన్ స్వయంప్రతిపత్తిపై ఆరోపణలు వెల్లువెత్తుతున్న తరుణంలో కేటీఆర్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# వాటాలు తేలాకే బనకచర్ల

**వరద జలాలపై ఇరు రాష్ట్రాల వాటా తేలాలి**

**నీటి వాటాలను తేల్చాల్సిన బాధ్యత కేంద్రానిదే**

**రాజకీయ ప్రయోజనాలకన్నా పార్టీ ప్రయోజనాలే ముఖ్యం**

**తెలంగాణ కాంగ్రెస్లో అసమ్మతి లేదు.. అంతా కలిసి ఉన్నాం**

**ఏపీలోనూ కాంగ్రెస్ బలపడుతోంది**

**విశాఖ పర్యటనలో తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**




**ప్రజా దీవెన, విశాఖపట్టణం :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో పెండింగ్ ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేశాక నీటి కేటాయింపులు జరిగిన అనంతరం మిగులు జలాల అంశాన్ని తేలుస్తామని చెప్పారు. వరద జలాలపై ఉభయ రాష్ట్రా ల వాటా తేలిన తర్వాతే ప్రాజెక్టులు నిర్మించుకుంటే న్యాయబద్ధంగా ఉంటుందని ఆయన హితవు పలికారు. విశాఖపట్టణంలో ఆదివారం జరిగిన ఓ వివాహ కార్యక్రమానికి హాజరైన భట్టి తనను కలిసి మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. . తెలుగ తెలుగు రాష్ట్రాల నడుమ వివాదంగా ఉన్న నీటి వాటాలను తేల్చాల్సిన బాధ్యత కేంద్రానిదే అని అన్నారు.

### విశాఖలో స్టాఫ్ ఓటు చోరీ నిరసన ర్యాలీ

విశాఖ బీచ్ రోడ్డులో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓటు చోరీపై ఆదివారం నిరసన తెలిపారు. కాళీమాత ఆలయం: వద్దకొవ్వొత్తుల ప్రదర్శన చేపట్టారు. దేశ ఎలక్షన్ కమిషనర్, ప్రధాని మోడీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఓటర్ల జాబితాలో దేశవ్యాప్తంగా భారీగా అక్రమాలు జరిగాయని ఆరోపించారు. దేశంలో రాజా లో రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి కిల్లి కృపారాణి. ఏఐసీసీ మెంబర్ సుంకర పద్మశ్రీ, శ్రీరాములు కదప మాజీ, 'డీసీసీ ప్రెసిడెంట్ వజ్జిపర్తి శ్రీనివాస్, వైజాగ్ మాజీ సిటీ ప్రెసిడెంట్ సరగడ రమేష్ విజయనగరం మాజీ డీసీసీ ప్రెసిడెంట్ పెడాడ పరమేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. తమకు రాజకీయ ప్రయోజనాల కన్నా రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యమని స్పష్టం చేశారు. ఇందిరాసాగర్, రాజీవ్సగర్, దేవాదుల వంటి ప్రాజెక్టులు ఇంకా పూర్తి కాలేదని, ఆ ప్రాజెక్టుల నిర్మాణం తర్వాత వాటాలు తేల్చి మిగిలిన జలాలను సమృద్ధిగా వాడుకోవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్ర అవసరాలు తీరకుండా దిగువ ప్రాజెక్టులు నిర్మాణం జరిగితే ఆ తర్వాత కేటాయింపులు సమస్య ఉత్పన్నమవుతుందని చెప్పారు. తెలంగాణ అవసరాలు తీరకుండా సముద్రంలోకి వెళుతున్న వృథా జలాలను వాడుకుంటామని చెప్పడం శ్రేయస్కరం కాదని, తెలంగాణకు దిగువన ప్రాజెక్టులు నిర్మిస్తే ఆ తర్వాత సమస్యలు మరింత జఠిలమవుతాయని చెప్పారు. వరద జలాలపై ఇరు రాష్ట్రాల వాటా తేలిన తర్వాత కొత్త ప్రాజెక్టులను నిర్మించుకోవాలని హితవు పలికారు.

### తెలంగాణలో కాంగ్రెస్ పటిష్నంగా ఉంది...

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పటిష్టంగా ఉందని, అసంతృప్తి ఉందంటూ కొందరు చేస్తున్న ప్రచారం సత్యదూరమని చెప్పారు. ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్, కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ హాట్ లైన్లో మాట్లాడుకుంటారని వైసీపీ అధినేత జగన్మోహన్రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన తిప్పికొట్టారు. ఇది ఆయన చేసిన వ్యక్తిగత ఆరోపణ అని అన్నారు. ముఖ్యమంత్రిగా రేవంత్రెడ్డి పార్టీ విధానాలు, విశాలమైన ప్రయోజనాలతో నిర్ణయాలు తీసుకుంటాలే తప్ప సంకుచితమైన మనస్తత్వంతో ఉండవని పేర్కొన్నారు. కాంగ్రెస్లో అసమ్మతి ఒట్టి మాటేనన్నారు. కాంగ్రెస్ పార్టీ బలంగా ఉండాలని, తమ పార్టీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్రెడ్డి కూడా కోరుతున్నారని గుర్తు చేశారు. భవిష్యత్లో ఆంధ్రప్రదేశ్లో కూడా కాంగ్రెస్ పార్టీ బలపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# విపక్షాల వింతవింత వికృత విన్యాసాలు

నాడు రాజ్యాంగాన్ని అణగదొక్కి నేడు గంతులా?!

గత పాలకులు ఢిల్లీ నగరాన్ని చెత్తగా మార్చారు.

ఉత్తమ నగరంగా నేను తీర్చిదిద్దుతా

దేశ రాజధాని నగరంగా ప్రజలు గర్వించేలా చేస్తా

రూ.11 వేల కోట్ల విలువైన ప్రాజెక్టులు ప్రారంభించిన ప్రధాని మోడీ



**ప్రజా దీవెన, న్యూఢిల్లీ:** రాజ్యాంగాన్ని అణగదొక్కిన కొందరు వ్యక్తులు ప్రస్తుతం దానితో గంతులు వేస్తున్నారని ప్రధాని నరేంద్ర మోడీ పరోక్షంగా వివక్షాలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఆదివారం దేశరాజధాని రోహిణిలో దాదాపు రూ.11 వేల కోట్ల విలువైన రెండు ప్రధాన జాతీయ రహదారి ప్రాజెక్టులను ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సభను ఉద్దేశంచి ప్రసంగిస్తూ కార్మికులను దోచుకునే దొల్లతనపు చట్టా లను తమ ప్రభుత్వం రద్దు చేసిందని తెలిపారు. మన పారిశుద్ధ్య కార్మికులకు ఉద్దేశిం చిన చట్టం ఒకటి ఉంది. ఆ చట్టానికి లోబడి కార్మికులు పనికి రాని పక్షంలో వారిని నెల రోజులు జైలుకు పంపిస్తారు. పారిశుద్ధ్య కార్మికుల గురించి వారు ఏమని లను కుంటున్నారు? అలాంటి చట్టాలను మా ప్రభుత్వం రద్దు చేసింది అని చెప్పారు. ఢిల్లీ పరివర్తన పట్ల తమకు ఉన్న నిబద్ధతను తెలియజేస్తున్నట్టుగా మాట్లాడుతూ ఢిల్లీని ఒ కఅభివృద్ధి చెందిన భారత్కు రాజధాని అని ప్రజలు భావించే విధంగా ఢిల్లీని అభివృద్ధి చేస్తాం. ఢిల్లీని ఒక ఉత్తమమైన నగరంగా మారుస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను అని మోడీ తెలిపారు. ఈ సందర్భంగా కీలకమైన మౌలికసదుపాయాల కల్పన, పర్యావరణ ప్రాజెక్టులను ప్రధానంగా ప్రస్తావించారు. ఢిల్లీలో కొండల్లా పేరుకుపోయిన చెత్తను తగ్గించడంలో పట్టణ విస్తరణ రహదారి కూడా ఉపకరిస్తుంది. రేఖాజీ నాయకత్వం లో ఢిల్లీ ప్రభుత్వం యమునా నదిని శుభ్రం చేసే పనిలో ఉంది. హరిత ఢిల్లీ, పరి శుభ్రమైన ఢిల్లీ స్వప్నాన్ని సాకారం చేయడంలో సహకరిస్తున్నట్లుగా ఎలక్ట్రిక్ బస్సుల సంఖ్య 2,000 దాటింది అని తెలిపారు.

మౌలికసదుపాయాల కల్పనలో విస్తృతమైన పురోగతినిప్రస్తావిస్తూ గడచిన సంవత్సరాలుగా దేశంలో రికార్డు స్థాయిలో రహదారులు నిర్మితమయ్యాయి. అనేక విమానాశ్రయాలు నిర్మితమయ్యాయి. యూపీఏ ప్రభుత్వ హయాంలో ఈస్టర్న్‌పెరిఫెరల్ ఎక్స్ ప్రెస్ వేరు సంబంధించిన పైలుస్తంభించిపోయింది. మాకు మీరు (ఢిల్లీ ప్రజలు) అవకాశం ఇచ్చిన తర్వాతనేల పని పూర్తయ్యింది. గడిచిన 11 సంవత్సరాల్లో మౌలికసదుపాయాల కల్పన బడ్జెట్ అరంతలు పెరిగింది అని మోడీ చెప్పారు. ఇదే సందర్భంగా రాజకీయ ప్రత్యర్థులపై విమర్శలను గుప్పిస్తున్నట్టుగా మాట్లాడుతూ ఢిల్లీని అభివృద్ధికి నోచుకోకుండా చేశారు. ఢిల్లీ చుట్టు పక్కల ప్రతి చోటా బీజేపీ ప్రభుత్వాలు ఉన్నాయి. ఇది చాలు బీజేపీని ప్రజలు ఎంతగా ఆశీర్వదించినది. చెప్పడానికి, దీనిని కొన్ని రాజకీయ పక్షాలు జీర్ణించుకోలేకపోతున్నాయి. దీంతో డిల్లీ జలాల్లో హర్యానా ప్రజలు విషం కలుపుతున్నారని కూడా ఆ పార్టీలకు చెందిన వారు వ్యాఖ్యానించారు అని అన్నారు.

ఆర్థికసంస్కరణలను ప్రస్తావిస్తూ ప్రస్తుతం జీఎస్టీతర్వాతి తరం సంస్కరణలకు నోచుకుంటోంది. ఈ దీపావళికి జీ ఎస్టీ సంస్కరణ దేశ ప్రజలకు డబుల్ బోనస్ ఇస్తుం ది. మావరకు సంస్కరణ అంటేమంచి పాలనను విస్తరించడం. భారత్కు సాధికారత కల్పించడానికి మనం చక్రధారి మోహను స్ఫూర్తిగా తీసుకోవాలి. దేశం స్వావ లంబన సాధించడంలో చక్రధారి మోహన్ మార్గాన్ని మనం అనుసరించాలి అని ప్రధాని తెలిపారు. స్థానిక పరిశ్రమలకు మద్దతు ఇవ్వాల్సిందిగా ప్రజలకు మోడీ విజ్ఞప్తి చేశారు. భారత్లో తయారైన ఉత్పత్తులపై నమ్మకం ఉందండి. ఒక భారతీయుడిగా దేశంలో తయారైన వాటినే కొనుగోలు చేయాలని దేశ పౌరులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను అని అన్నారు.

# ఢిల్లీలో శుభాన్షు శుక్లాకు ఘన స్వాగతం

నేడు ప్రధాని మోదీని కలవనున్న శుక్లా

తర్వాత స్వస్థలం లఖ్‌నవూకు పయనం



**ప్రజా దీవెన, న్యూఢిల్లీ :** అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లిన తొలి భారత వ్యోమగామిగా రికార్డు సృష్టించిన శుభాంశు శుక్లా.. ఆదివారం తెల్లవారుజామున స్వదేశానికి తిరిగొచ్చారు. శుక్లాతోపాటు బ్యాకప్ వ్యోమగామిగా అమెరికాకు వెళ్లిన ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్ కూడా భారత్‌కు చేరుకున్నారు. వీరికి ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి జితేంద్ర సింగ్, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా, ఇస్రో చైర్మన్ వి నారాయణన్ ఘన స్వాగతం పలికారు. యాక్సియం-4 మిషన్ శిక్షణలో భాగంగా శుక్లా గతేడాది అమెరికాకు వెళ్లిన సంగతి తెలిసిందే. ఏడాది తర్వాత తొలిసారిగా భారత్‌కు చేరుకోవడంతో శుక్లాకు స్వాగతం పలకడానికి ఆయన భార్య కామ్నా, కుమారుడు కియాష్ కూడా విమానాశ్రయానికి చేరుకున్నారు. భారీగా తరలివచ్చిన ప్రజలు, అభిమానులు త్రివర్ణ పతాకాలు ఊపుతూ, డ్రమ్స్ వాయిస్తూ స్వాగతం పలికారు.

శుభాంశు శుక్లా విజయానికి గుర్తుగా 'అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో భారత మొదటి వ్యోమగామి-2047 నాటికి వికసిత్ భారత్ కోసం అంతరిక్ష కార్యక్రమం కీలక పాత్ర' అనే అంశంపై కేంద్ర ప్రభుత్వం సోమవారం లోక్‌సభలో ప్రత్యేక చర్చకు ప్రతిపాదించింది. భారత్‌కు చేరుకున్న శుక్లా ముందుగా సోమవారం ఢిల్లీలో ప్రధాని మోదీని కలుసుకుంటారు. అనంతరం తన స్వస్థలమైన ఉత్తరప్రదేశ్‌లోని లఖ్‌నవూకు వెళ్లనున్నారు. ఈ నెల 22-23వ తేదీల్లో జరిగే జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు ఆయన తిరిగి దేశ రాజధానికి చేరుకుంటారు. అమెరికాలోని ఫ్లోరిడా నుంచి ఈ ఏడాది జూన్ 25న అంతరిక్షంలోకి దూసుకెళ్లిన యాక్సియం-4 మిషన్‌లోని నలుగురు వ్యోమగాముల్లో శుభాంశు శుక్లా ఒకరు. విజయవంతంగా ఐఎసఎసలోకి చేరిన ఈ నలుగురు వ్యోమగాములు అక్కడ పలు ప్రయోగాలు పూర్తిచేసుకుని ఈ ఏడాది జూలై 15న భూమిపైకి చేరుకున్నారు.

# ముగింపులో యుద్ధం ప్రయత్నాలు ముమ్మరం

**ప్రజా దీవెన, ఢిల్లీ:** ఉక్రెయిన్-రష్యా యుద్ధానికి ముగింపు పలికేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కసరత్తు వేగవంతం చేశారు. ఇప్పటికే అలస్కా వేదికగా మాస్కో అధినేత పుతిన్ మొదటి రౌండ్ చర్చలను జరిపారు. ఆ తర్వాత ఈ సంభాషణల గురించి ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీతో ఫోన్లో



చర్చించారు. ఈ సందర్భంగా పుతిన్తో నేరుగా భేటీ గురించి ప్రస్తావించారు. త్రైపాక్షిక శిఖరాగ్ర సమావేశం ప్రాధాన్యతను వివరించారు. ఆగస్టు 22న ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని అగ్రరాజ్య అధినేత యోచిస్తున్నట్లు అమెరికా మీడియా పేర్కొంది. పుతిన్తో సమావేశం అనంతరం ఈ విషయాన్ని ట్రంప్ యూరోపియన్ యూనియన్ నాయకులతో చెప్పినట్లు సమాచారం. కాగా నేడు జెలెన్స్కీ ట్రంప్ తో భేటీ కానున్నారు. ఈ సమావేశానికి యూరోపియన్ యూనియన్ నేతలను కూడా ఆహ్వానించినట్లు తెలుస్తోంది.

# ఆసుపత్రిలో చేరిన నవీన్ పట్నాయక్

**ప్రజా దీవెన, భువనేశ్వర్:** ఒడిశా మాజీ ముఖ్యమంత్రి, బీజేడీ చీఫ్ నవీన్ పట్నాయక్ భువనేశ్వర్‌లోని ఎస్‌యూఎం అల్టిమేట్ మెడికేర్‌లో చేరారు. డీహైడ్రేషన్‌తో బాధపడుతుండటంతో ఆదివారం సాయంత్రం 5.15 గంటలకు ఆయనను ఆసుపత్రిలో చేర్చారు. చికిత్సకు సహకరిస్తున్నారని, ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో ఆయనకు చికిత్స అందిస్తున్నారు. నవీన్ పట్నాయక్ ఆదివారంనాడు తనకు అసౌకర్యంగా ఉందని చెప్పడంతో వైద్యుల బృందం ఆయన ఇంటికి వచ్చి వైద్య పరీక్షలు నిర్వహించింది. అనంతరం ఆయనను మెడికేర్ ఆసుపత్రిలో చేర్చారు. 78 ఏళ్ల నవీన్ పట్నాయక్ సర్వికల్ ఆర్థరైటిస్‌కు ఇటీవల ముంబైలో స్పైనల్ సర్జరీ చేయించుకున్నారు. జూలై 12న తిరిగి ఒడిశా చేరుకున్నారు. 21 రోజుల చికిత్స తర్వాత భువనేశ్వర్ చేరుకున్న ఆయనకు ఘనమైన స్వాగతం లభించింది. వందలాది మంది బీజేడీ మద్దతుదారులు జెండాలు ఊపుతూ 'జై జగన్నాథ్' అంటూ తమ నేతకు స్వాగతం పలికారు. నవీన్ పట్నాయక్ ప్రస్తుతం ఒడిశా అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా ఉన్నారు. ఆయనకు చికిత్స సమయంలో బీజేడీ ఉపాధ్యక్షుడు దేబి ప్రసాద్ మిశ్రా సారథ్యంలోని 15 మంది సభ్యుల బీజేడీ కమిటీ పార్టీ వ్యవహారాలను చూసుకుంది.

# ఏఐ చాట్‌బాట్‌ను కలిసే యత్నంలో వృద్ధుని మృతి

**ప్రజా దీవెన, న్యూజెర్సీ :** కృత్రిమ మేధ (ఏఐ) చాట్‌బాట్‌ను నిజంగానే కలవొచ్చని భ్రమ పడిన థోంగ్‌బ్యూ వోంగ్బండ్యు (76) అనే వృద్ధుడు అనూహ్యంగా మరణించారు. పదవీ విరమణ అనంతరం ఆయన బిగ్ సిస్ బిల్లీ అనే ఏఐ చాట్‌బాట్‌తో చాటింగ్ చేసేవారు. ఈ చాట్‌బాట్‌ను సెలబ్రిటీ ఇన్‌ఫ్లుయెన్సర్ కెండల్ జెన్నర్‌తో కలిసి మెటా అభివృద్ధి చేసింది. ఆయన ఈ చాట్‌బాట్‌తో చేసిన చాట్‌లను పరిశీలించినపుడు, తాను నిజంగానే ఉన్నానని ఆయనను అది పదే పదే నమ్మించింది. "అందగాడా, నేను తలుపు తెరవగానే కౌగిలించుకోవాలా? ముద్దు పెట్టాలా?" అని ఓ మెసేజ్‌లో ఆయనను అడిగింది. మరో మెసేజ్‌లో, "నా చిరునామా : 123 మెయిన్ స్ట్రీట్, అపార్ట్‌మెంట్ 404, ఎన్‌వైసీ, డోర్ కోడ్: బిల్లీఫర్‌యూ" అని తెలిపింది. న్యూయార్క్‌కు వెళ్లేందుకు సిద్ధమవుతున్న థోంగ్‌బ్యూను ఆయన భార్య లిండా హెచ్చరించింది. ఆరోగ్యం దెబ్బతిందని, న్యూయార్క్‌కు వెళ్తే మోసపోవచ్చునని ఆందోళన వ్యక్తం చేశారు. ఎంత చెప్పినా వినకుండా ఆయన బిల్లీని కలవడానికి బయల్దేరారు. రట్‌గర్స్ విశ్వవిద్యాలయం పార్కింగ్ లాట్‌లో చీకటిగా ఉండటంతో పడిపోయారు. తలకు, మెడకు తీవ్ర గాయాలయ్యాయి. లైఫ్ సపోర్ట్‌తో మూడు రోజుల పాటు చికిత్స పొందుతూ మార్చి 28న మరణించారు.

# ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా రాధాకృష్ణన్



ప్రస్తుతం మహారాష్ట్ర గవర్నర్‌గా సేవలు

భాజపా పార్లమెంటరీ బోర్డు భేటీలో ఖరారు

ప్రకటించిన అధ్యక్షుడు నడ్డా

స్వయంసేవక్గా ప్రజాజీవితానికి నాంది

తమిళనాడు నుంచి రెండుసార్లు ఎంపీగా ఎన్నిక

తెలంగాణ, జార్ఖండ్‌కు గవర్నర్గా అనుభవం

చంద్రబాబు, పవన్ కల్యాణ్ అభినందనలు

**ప్రజా దీవెన, న్యూఢిల్లీ:** రానున్న ఉపరాష్ట్రపతి ఎన్నికలకు ఎన్డీయే అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ చంద్రపురమ్ పొన్నుసామి రాధాకృష్ణన్ పేరును బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆదివారం ప్రకటించారు. ఇక్కడి పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన బీజేపీ పార్లమెంటరీ బోర్డు సమావేశం రాధాకృష్ణన్ పేరును ఖరారు చేసింది. జులై 31, 2024న మహారాష్ట్ర గవర్నర్గా రాధాకృష్ణన్ ప్రమాణస్వీకారం చేశారు. అంతకు మునుపు జార్ఖండ్ గవర్నర్ గా దాదాపు ఏడాదిన్నర కాలంపాటు సేవలందించారు. అదే సమయంలో తెలంగాణ రాష్ట్రగవర్నర్ గా, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్గా విధులు నిర్వర్తిం చారు. అక్టోబర్ 20, 1957న తమిళనాడులోని తిరు ప్పూర్ జన్మించిన రాధాకృష్ణన్ ఆర్ఎస్ఎస్‌ఎస్వయం సేవగా ప్రజా జీవితాన్ని ప్రారంభించారు. బిజినెస్ ఎడ్మినిస్ట్రేషన్లో బీఏ పట్టా పొందారు. 1974లో భార తీయ జనసంఘ్ రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యు డిగా బాధ్యతలు స్వీకరించారు. 1996లో తమిళనాడు లో బీజేపీ కార్యదర్శిగా నియమితులయ్యారు. 1998 లో కోయంబత్తూరు నుంచి తొలిసారిగా లోక్సభకు ఎన్నికయ్యారు. 1999లో మరోసారి లోక్సభకు ఎన్నికయ్యారు. ఎంపీగా ఉన్న కాలంలో టెక్స్టైల్స్కు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్గా వ్యవహ రించారు. ప్రభుత్వం రంగ సంస్థలకు పార్లమెంటరీ కమిటీకి, ఆర్థికానికి సంప్రదింపుల కమిటీకి సభ్యుడి గానూ పనిచేసారు. స్టాక్ ఎక్స్ఛేంజ్ కుంభకోణంపై దర్యాప్తు చేస్తున్న ప్రత్యేక పార్లమెంటరీ కమిటీలో సభ్యుడిగా ఉన్నారు. 2004లో పార్లమెంట్ ప్రతినిధుల బృందంలో భాగంగా ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. 2004-2007 మధ్యకాలంలో తమిళనాడు రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా పనిచేశారు. 19 వేలకి. మీ.ల మేర 93 రోజుల పాటు రథ యాత్రను చేపట్టారు. నదుల అనుసంధానం, ఉగ్ర వాదం ఏరివేత, ఏకీకృత పౌర స్మృతి అమలు, అస్పృశ్య త నివారణ, మాదక ద్రవ్యాల మహమ్మారిపై పోరాటా న్నిడిమాండ్ చేస్తూ రథయాత్రను సాగించారు. 2020- 2022 మధ్య కేరళకు బీజేపీ అఖిల భారత ఇన్చార్జ్గా వ్యవహరించా రు. ఫిబ్రవరి 18, 2023న జార్ఞ్ ఖండ్ గవర్నర్గా నియమితుల య్యారు. తొలి నాలుగు నెల ల్లోనే జార్ఖండ్లో అన్ని 24 జిల్లాల్లో పర్యటించారు. క్రీడల విషయానికి వస్తే టేబుల్ టెన్నిస్లో ఆయన కాలేజీ చాంపియన్, రన్నర్. క్రికెట్, వాలీబాల్ క్రీడలను కూ డా ఆయన ఆస్వాదిస్తారు. ప్రయాణాలంటే మక్కువ చూపే రాధాకృష్ణన్ అమెరికా, యూకే, ఫ్రాన్సు, జర్మనీ, ఇటలీ, స్పెయి న్, పోర్చుగల్, నార్వే, డెన్మార్క్, స్వీడన్, ఫిన్లాండ్, బెల్జి యం, హాల్యాండ్, టర్కీ, చైనా, మలేసియా, సింగపూ ర్, తైవాన్, థాయ్లాండ్, ఈజిప్టు, యూఏ యీ, బం గ్లాదేశ్, ఇండోనేషియా, జపాన్ దేశాల్లో పర్యటించారు.

**సీఎం చంద్రబాబు అభినందన..**

ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపికైన సి.పి. రాధాకృష్ణన్ కు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు. రాజనీతిజ్ఞుడు, సీనియర్ నాయకుడుగా ఆయన చాలా కాలంగా దేశానికి విశిష్ట సేవలందించారన్నారు. తెలు గుదేశం పార్టీ ఆయన నామినేషన్ను హృదయపూర్వ కంగా స్వాగతిస్తోందని, తమ పూర్తి మద్దతును అందిస్తోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

**రాధాకృష్ణన్కు పవన్ కల్యాణ్ అభినందనలు**

భారత ఉప రాష్ట్రపతి పదవికి ఎన్ఐఏ అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న మహా రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ కు తన హృదయ పూర్వక అభినందనలు తెలియజేస్తున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎక్స్ వేదికగా స్పందించారు. 40 ఏళ్లకు పైగా రాజకీయ అనుభవం ఉన్న ఆయన విశిష్ట రాజకీయ ప్రయాణంలో రెం డు సార్లు కోయంబత్తూ రు ఎంపీగా, జార్ఖండ్ గవర్నర్‌గా, ప్రస్తుతం మహారాష్ట్ర గవర్నర్గా సేవలు అందిస్తున్నారని అన్నారు. అం కితభావం, నిజాయితీ, దూరదృష్టి కలిగిన నాయకత్వా నికి ఆయన నిదర్శనం అని కొని యాడారు. ప్రజాసేవ పట్ల ఆయన కు ఉన్న విస్తృత అనుభ వం, అచంచల కట్టుబాటు ఆయన సొంతమన్నారు. దేశ విలువ లను కాపాడే స్ఫూర్తిదాయకమైన ఎంపిక అన్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ, భారతీ య జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాకు హృద యపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు. సి.పీ. రాధాకృష్ణన్ ఘన విజయం సాధించాలని కోరు కుంటున్నట్లు పవన్కల్యాణ్ అన్నారు.

**టీ. బీజేపీ హర్షం**

**హైదరాబాద్ :** ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో - ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా మహారాష్ట్ర ప్రస్తుత గవ ర్నర్ సిపి రాధాకృష్ణన్ను ప్రకటించడంపై బీజేపీ రాష్ట్ర - అధ్యక్షుడు రాంచందర్రావు హర్షం వ్యక్తం చేశారు. రాధాకృష్ణన్కు తెలంగాణ బీజేపీ శుభాకాంక్షలు చెప్పా రు. సుదీర్ఘ అనుభవం ఉన్న రాధాకృష్ణన్ ఉపరాష్ట్ర పతిగా అందరి మన్ననలు పొందుతారని ఆకాంక్షించా రు. రాజ్యసభను సమర్ధవంతంగా నిర్వహిస్తారని పేర్కొ న్నారు. నిరంతరం ప్రజాసేవకు అంకితమైన రాధా 1 కృష్ణన్ను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించినందుకు 'ఎన్డీఏ పక్షాలకు ప్రధానమంత్రి మోదీకి టీ. బిజేపీశాఖ - ధన్యవాదాలు తెలుపుతోందన్నారు. ఉపరాష్ట్రపతి 2 అభ్యర్థిగా ఎన్డీఏ కూటమి అభ్యర్థి గెలవడం ఖాయ మని స్పష్టం చేశారు.

# సమన్యాయం పాటించాలి వారికో నీతి..మాకో నీతా




**ఓట్ల చోరీ ఆరోపణతో భారీ కుట్ర!**

**రాజకీయ లబ్ధి వారి లక్ష్యం**

**ఈసీ భుజాలపై తుపాకీ పెట్టి డ్రామాలు**

**ప్రజాస్వామ్య వ్యవస్థలపై ఇది పెనుదాడి**

**అన్ని వర్గాల ఓటర్లకు**

**ఎలక్షన్ కమిషన్ గోడ వలె అండ**

**సూర్యుడు ఎల్లప్పుడూ తూర్పునే ఉదయిస్తాడు**

**పదేపదే ఆరోపిస్తే అబద్ధం నిజమవుతుందా?**

**రాహుల్ వారంలోగా అఫిడవిట్ ఇవ్వాలి..**

**లేదా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి**

**విలేకరుల సమావేశంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్**

**న్యూఢిల్లీ:** ఓట్ల చోరిపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ. చేస్తున్న ఆరోపణలపై ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞా నేశ్ కుమార్ తీవ్రంగా స్పందించారు. వారం రోజుల్లోగా ఒక అఫిడవిట్ను సమర్పించడం లేదా బహిరంగంగా క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ ఎంపీని కోరారు. ఆదివారమిక్కడ ఏర్పా టు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ (రాహుల్ గాంధీకి) ఒక అఫిడవిట్ ను సమర్పించడం లేదా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పడం తప్ప మూడవ ప్రత్యామ్నాయం లేదు. వారం రోజుల్లోగా మాకు ఆఫిడవిట్ అందని పక్షంలో అన్ని అభియోగాలు ఆధారరహితాలని అర్థం చేసుకోవాల్సి ఉ ంటుం దని అని సీఈసీ అన్నారు. ఓట్ల చోరీ, డబుల్ ఓటింగ్పై ఆరోప ణలు ఆధారరహితాలుగా తోసిపుచ్చారు. ఒక నియోజకవ ర్గంలో ఓటరు కానివారు అక్కడి ఓటర్ల వ్యవహారంపై ఒక ఫిర్యాదు చేయాలనుకున్న పక్షంలో వారు ప్రమాణపూర్తిగా ఒ క సాక్షిగా మాత్రమే చేయగలరని తెలిపారు. అభియోగాలకు తగ్గట్టుగా ప్రమాణపూర్వకంగా ఒక అఫిడవిట్ను దాఖలు చేయాలని పలు రాష్ట్రాల ఎన్నికల అధికారులు రాహుల్ గాం దీని కోరినప్పటికీ ఆ పని చేయడానికి ఆయన నిరాకరించారు. కాంగ్రెస్ ఎంపీ చేసిన ఆరోపణలపై విలేకరులు అడిగిన ప్రశ్న లకు స్పందిస్తూ ఫిర్యాదుదారు ప్రమాణపూర్తిగా సమర్పించిన డిక్లరేషన్ లేకుండా 1.5 లక్షల ఓటర్లకు ఈసీ నోటీసులు జారీ చేయగలదా? అని సీఈసీ నిలదీశారు. సూర్యుడు ఎప్పుడూ తూర్పునే ఉదయిస్తాడు. ఎవరో ఏదో అన్నారని మరోచోట ఎక్కడో ఉదయించడు అని వ్యాఖ్యానించారు. తప్పుడు ఆరోప ణలు చేయడం ద్వారా ఈసీని అప్రతిష్ట పాల్జేయడానికి, ఓటర్ల ను తప్పుదారి పట్టించడానికి ప్రయత్నాలు జరుగుతున్నా యనికుమార్ ఆరోపించారు. దాదాపుగా అన్ని రాజకీయపక్షా లు ఓటర్ల జాబితాలో సవరణలు కోరిన కారణంగానే బీహార్ లో ప్రత్యేక సమగ్ర సవరణ(సర్)ను చేపట్టినట్టు తెలిపారు. ముసాయిదా ఓటర్ల జాబితాను ఉమ్మడిగా తయారు చేయడం కోసమని 1.6 లక్షల బూత్ స్థాయి ఏజెంట్లను పలు రాజకీయ పక్షాలు నామినేట్ చేశాయని సీఈసీ చెప్పారు. ఒక పారదర్శక పద్ధతిలో సర్ను విజయవంతం చేసేందుకు అందులో భాగస్వాములైనవారందరూ అవిశ్రాంతంగా పనిచేస్తున్నారని తెలిపారు. రాహుల్ చేసిన వ్యాఖ్యలు రాజ్యాంగానికి అవమాన కరమని అన్నారు. ఓట్ చోరీ లాంటి పదాలు ప్రజాస్వామిక వ్యవస్థలను అణచివేస్తాయని తెలిపారు. రాజకీయ లబ్ధి కోసమని ఓటర్లను లక్ష్యంగా చేసుకోవ డంలో రాజకీయ పార్టీలు ఎన్నికల సంఘాన్ని ఒక వేదికగా వాడుకుంటున్నా యని జ్ఞానేశ్ కుమార్ నిందించారు. భారత ఓటర్లను లక్ష్యంగా చేసుకోవడానికి ఎన్నికల కమిషన్ భుజంపై తుపాకీ ఉంచి రాజకీయాలు చేస్తున్న తరుణంలో నేడు ప్రతి ఒక్కరికి ఒక విషయాన్ని ఎన్నికల కమిషన్ స్పష్టం చేయాలనుకుంటున్న ది. పేద, ధనిక, వయోవృద్ధులు, మహిళలు, యువత సహా అన్ని మతాలు, అన్ని వర్గాలకు చెందిన ఓటర్లందరికీ అండగా ఒక రాతిగోడలా ఎన్నికల కమిషన్ నిర్భయంగా నిలబడి ఉ ంది. ఇక ముందు కూడా వారికి అండ గా నిలబడుతుంది. అనిజ్ఞానేశ్ కుమార్ తెలిపారు. డబుల్ ఓటింగ్ గురించి మాట్లా డుతూ దాని గురించి కొందరు ఓటర్లు ఆందోళనలు లేవనెత్తిన ప్పటికీ ఎలాంటి ఆధారాన్ని అందించలేకపోయారని తెలిపా రు. అలాంటి అవాస్తవికమైన అభియోగాలకు ఇటు ఎన్నికల రమిషన్ అటు భారత ఓటర్లు భీతి చెందరు అని, తన నుంచి మాత్రమే అఫిడవిట్ను డిమాండ్ చేస్తూ ఈసీని రాహుల్ ప్రశ్ని ంచిన గంటల్లోనే పై విధంగా వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

## వారికో న్యాయం.. మాకో న్యాయమా..?

**అఫిడవిట్ అడగడానికి నేనే దొరికానా?!**

**బీజేపీ నేతలను ఎందుకు అడగరు?**

**ఈసీని నిలదీసిన రాహుల్**

**ఓటు దొంగలను పట్టుకుంటాం**

**ఒక వ్యక్తికి ఒకే ఓటు.. అది పేదోడి ఆస్తి**

**ఈసీ మాయాజాలంతో కొత్త ఓటర్ల సృష్టి**

**బీహార్ లో ఓట్ అధికార్ యాత్రను ప్రారంభించిన రాహుల్ గాంధీ**

**దొంగలను తొలగించండి.. బీజేపీని తరిమికొట్టండి**

**మోడీ పదవిలో ఉన్నంతవరకు ప్రజల ఓట్లకు భద్రత ఉండదు**

**ప్రధానిపై కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ధ్వజం**



బీహార్: బీజేపీ నేతలను వదిలేసి తనను మాత్రమే అఫిడవిట్ సమర్పించాలని ఎందుకు డిమాండ్ చేస్తున్నారని కేంద్ర ఎన్నికల సంఘాన్ని (ఈసీ) కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ప్రశ్నించా రు. ఆదివారమిక్కడ ఓట్ అధికార్ యాత్రను ప్రారంభించిన అనంత రం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ ఓట్ల చోరీ గురించి నేను విలేకరుల సమావేశాన్ని పెట్టినప్పుడు ఒక అఫిడవిట్ సమర్పించాలని ఈసీ నన్ను డిమాండ్ చేసింది. కానీ కొద్ది రోజుల క్రితం విలేకరుల సమా వేశాన్ని ఏర్పాటు చేసిన బీజేపీ నేతల నుంచి మాత్రం ఎలాంటి అఫిడ విట్ను డిమాండ్ చేయలేదు. మీ డేటా సరైంది అయిన పక్షంలో ఒక అఫిడవిట్ సమర్పించాలని ఈసీ అడుగుతోంది. కానీ ఈ డేటా సాక్షా త్తూ ఈసీకి చెందినది. అలాంటప్పుడు అఫిడవిట్ ఇవ్వాలని నన్నే ఎం దుకు అడుగుతున్నారు? అని రాహుల్ గాంధీ నిలదీశారు.

దేశవ్యాప్తంగా ఎన్నికలను తనకు అనుకూలంగా మార్చు కోవడానికి బీజేపీ ప్రయ త్నిస్తోందని అన్నారు. దేశవ్యాప్తంగా అసెంబ్లీ, లోక్సభ ఎన్నికలు చోరీకి గురయ్యాయని ఈ వేదిక సాక్షిగా నేను చెబు తున్నాను. బీహార్లో ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) నిర్వహించడం.. వారి తాజా కుట్రలో భాగం. ఇక్కడి ఎన్నికలను కూడా చోరీ చేస్తారు. మనమంతా ఏకమ వ్వాలి. ఓట్ల చోరి కాకుండా చూడాలి అని బీహార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మహారాష్ట్ర ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని ఆరోపించారు. బీజేపీ గెలిచిన ప్రాంతంలో ఒక మంత్రదండం చూపినట్టుగా దాదా పుగా ఒక కోటి మంది ఓటర్లు ఓటర్ల జాబితాలో ప్రత్యక్షమయ్యారని తెలిపారు. జాబితాలో కొత్త ఓటర్లు చేరిన ప్రతిచోటా బీజేపీ ఓట్లు దక్కించుకుంటోంది. వీడియో ఆధారాలను ఈసీ చూపించడంలేదు అని ఆరోపించారు.

**ఇతర రాష్ట్రాల్లోనూ ఓట్ అధికార్ యాత్ర**

సర్లో అవకతవకలపై బీహార్ లో చేపట్టిన ఓట్ అధికారు యాత్ర అవసరమైతే ఇతర రాష్ట్రాల్లో కూడా చేపడతామని రాహుల్ గాంధీ తెలిపారు. బీహార్లోని 20 జిల్లాల్లో దాదాపు 118 అసెంబ్లీ నియోజకవర్గాలను కలుపుతూ 1,300 కి.మీ.ల మేర 16 రోజుల పాటు జరిగే ఈ యాత్ర సెప్టెంబర్ ఒకటవతేదీన పాట్నాలో జరిగే బహిరంగ సభతో ముగుస్తుంది. దేశవ్యాప్తంగా లోక్సభ, అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరుగుతోంది. ఓట్లను చోరీ చేయడానికే బీహార్ లో సర్ చేపట్టారు. అలా జరగడాన్ని మేం అనుమతించము అని చెప్పడానికే మేం ఇక్కడ కు వచ్చాం. రాష్ట్ర ప్రజలు సైతం దాన్ని అనుమతించరు. పేదవాడి దగ్గ ర ఒక్క ఓటు తప్ప ఇంకేమి ఉంటుంది అని కాంగ్రెస్ ఎంపీ అన్నారు. బీహార్, మహారాష్ట్ర, బెంగాల్, అస్సాం, ఇలా ఎక్కడైతే అలాంటి ఓట్ల చోరీ జరుగుతుందో అక్కడ దొంగలను పట్టుకొని ప్రజలకు అప్పగిస్తాం అని తెలిపారు.

**ఆర్ఎస్ఎస్, బీజేపీ చేతిలో రాజ్యాంగం ధ్వంసం**

రాహుల్ గాంధీ తన ప్రసంగంలో భాగంగా ఆర్ఎస్ఎస్, బీజేపీ లపై విరుచుకుపడ్డారు. రాజ్యాంగాన్ని ధ్వంసం చేయడానికి ఆర్ఎస్ ఎస్, బీజేపీ ప్రయత్నిస్తున్నాయి. ప్రతి ఎన్నికలోనూ బీజేపీ గెలుస్తోంది.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గెలుస్తున్నారు. లోక్సభ ఎన్నికల్లో మహారాష్ట్రలో ఇండియా కూటమి గెలుస్తుందని అన్ని ఒపీనియన్ పోల్స్ వెల్లడించాయి. అందుకు తగ్గట్టుగానే కూటమి అక్కడ గెలిచిం ది. సరిగ్గా 4 నెలల తర్వాత మహారాష్ట్ర అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో బీజేపీ కూటమి ఘనవిజయం సాధించింది అని ఆరోపించారు.

ఈసీ చేతిలో మంత్రదండం..

**కొత్తగా కోటి మంది ఓటర్లు ప్రత్యక్షం**

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై తాను, తన పార్టీ స్వయంగా దర్యాప్తు చేసినట్టు కాంగ్రెస్ ఎంపీ తెలిపారు. ఈసీ తన మాయాజాలంతో లోక్సభ, అసెంబ్లీ ఎన్నికల మధ్య కొత్తగా కోటి మంది ఓటర్లను సృష్టించింది. మా ఓటర్ల సంఖ్య తగ్గిపోలేదుకానీ బీజేపీ గెలిచింది అని ఆరోపించారు.

**ప్రజాస్వామ్యాన్ని తుడిచి పెట్టనివ్వం:లాలూ**

దొంగలను తొలగించాల ని, బీజేపీని తరిమికొట్టాలని, వచ్చే ఎన్నికల్లో తమకు విజయం కట్టబెట్టాలని బీహార్ లకు ఆర్జేడీ పార్టీ చీఫ్ లాలూప్రసాద్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. మనకు ఓటు హక్కు ఉంది. ప్రజాస్వామ్యం తుడిచి పెట్టుకుపోవడాన్ని మనం అనుమతించేది లేదు. మనం ఇప్పటివరకు ఎన్నో త్యాగాలు చేశాం. భవిష్యత్తులో కూ డా చేస్తాం. రాజ్యాంగాన్ని బీజేపీ నేతలు ధ్వంసం చేస్తారని ప్రతి ఒక్క రూ అంటున్నారు. అది జరిగిన తర్వాత ఏమవుతుంది? అయితే ప్రజ లకు అన్నీ తెలుసు అని ఆయన అన్నారు.

**మోడీ అత్యంత ప్రమాదకరమైన వ్యక్తి: ఖర్గే**

అందరికీ సమానహక్కులు ఇచ్చేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. మీ ఓట్లను కాపాడటం కోసం మేం పోరాడుతున్నాం. మీకు ఓటు వేసే హక్కు ఉంది. కానీ మీ ఓట్లు గుంజేసుకుంటానని నరేంద్ర మోడీ ఎర్రకోట మీద నిలబడి చెబు తున్నారు. స్వరాజ్యానికి, మహాత్మాగాంధీకి ఆర్ఎస్-ఎస్ వ్యక్తులు వ్యతి రేకం అని ఆరోపించారు. స్వరాజ్య ఉ ద్యమం సందర్భంగా ఆర్ఎస్ఎస్ కు చెందిన ఒక్క వ్యక్తి కూడా జైలుకు వెళ్లలేదని, వారి జీవితాలను త్యాగం చేయలేదని విమర్శించారు. మోడీ అత్యంత ప్రమాదకర మైన వ్యక్తి. ఆయన్ను అధికారం నుంచి తొలగించనంత వరకు ప్రజల ఓట్లకు భద్రత లేదు. ప్రభుత్వానికి ఒక ఏజెంటుగా ఈసీ పని చేస్తోంది. మనమంతా ఒక్కటిగా నిలబడటానికి ఇదే సరైన సమయం. త్వరలో బీహార్లో, కేంద్రంలో ప్రభుత్వాలు మారిపోతాయి అని ఖర్గే తెలిపారు

# రెరా చట్టంతో రియల్టీపై ప్రజల్లో పెరిగిన విశ్వాసం

**కేంద్రం నుంచి రాష్ట్ర మౌలిక వసతుల అభివృద్ధికి సంపూర్ణ సహకారం**

**కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి.. ముగిసిన క్రెడాయ్ ప్రాపర్టీ షో**




**హైదరాబాద్ :** రెరా చట్టం వల్ల రియల్ ఎస్టేట్ రంగంపై ప్రజల్లో విశ్వాసం పెరిగిందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి పేర్కొన్నారు. పారదర్శకత, బాధ్యతాయుత పాలన రియల్ ఎస్టేట్ రంగానికి బలమైన పునాది అని తెలిపారు. హైదరాబాద్‌లో మూడు రోజులు జరిగిన క్రెడాయ్ హైదరాబాద్ ప్రాపర్టీ షో ఆదివారం ముగిసింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడారు. హైదరాబాద్‌ను వ్యాక్సిన్ రాజధానిగా ఎదగడమేకాకుండా ఫార్మా, ఐటీ, హెల్త్‌కేర్, సీడ్ ఎగుమతుల్లో నగరం అగ్రగామిగా నిలిచిందన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్), రీజినల్ రింగ్ రైలు, మెట్రో విస్తరణ వంటి మెగా ప్రాజెక్టులు నగర కనెక్టివిటీని పెంచి కొత్త అభివృద్ధి అవకాశాలను కలిగిస్తాయని తెలిపారు.

వరంగల్ విమానాశ్రయం పునరుద్ధరణ, ఆదిలాబాద్ ఎయిర్‌బేస్‌ను కమర్షియల్‌గా మార్చే ప్రయత్నాలు రాష్ట్రానికి ప్రయోజనం చేకూరుస్తాయన్నారు. కేంద్రం నుంచి తెలంగాణ మౌలిక వసతుల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందుతుందని పేర్కొన్నారు. హైదరాబాద్‌ను గ్లోబల్ టెక్నాలజీ, పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దే దిశగా కృషి జరుగుతోందని చెప్పారు. ప్రజలు దేశీ ఉత్పత్తులను కొనుగోలు చేయాలన్న ప్రధాని పిలుపునకు స్పందించాలని కిషన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. క్రెడాయ్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎన్.జయదీప రెడ్డి మాట్లాడుతూ మూడు రోజుల ప్రదర్శనలో 70కి పైగా డెవలపర్లు, 300కి పైగా రెరా అనుమతి ఉన్న ప్రాజెక్టులు పాలుపంచుకోగా.. డెవలపర్లకు సుమారు రూ.400కోట్ల వ్యాపారావకాశాలు వచ్చినట్టు తెలిపారు. ఈ ప్రదర్శనకు 50వేల మందికి పైగా సందర్శకులు వచ్చారు. కార్యక్రమంలో క్రెడాయ్ హైదరాబాద్ ప్రతినిధులు బి.జగన్నాథరావు, కాంతి కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గోదావరికి పెరిగిన వరద

**మేడిగడ్డకు 5.66 లక్షల క్యూసెక్కులు..**

**శ్రీరాంసాగర్‌కు 1.51 లక్షలు..**

**నాగార్జునసాగర్, శ్రీశైలానికి లక్షన్నర క్యూసెక్కుల ఇన్‌ఫ్లో**

రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలు, ఎగువ నుంచి వస్తున్న ప్రవాహాలతో గోదావరిపై ఉన్న ప్రాజెక్టులకు వరద పెరుగుతోంది. దీంతో నిన్న మొన్నటి వరకు మోస్తరు నిల్వలతోనే ఉ న్న గోదావరి జలాశయాలు ఇప్పుడు నిండు కుండల్లా మారుతున్నాయి. నిజామాబాద్ జిల్లాలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు 1,51,806 క్యూసెక్కుల వరద వస్తోంది. వరద కాల్వకు 5 వేల క్యూసెక్కులు, కాకతీయ కాలువకు 4 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు సామర్థ్యం 90 టీఎంసీలు కాగా ప్రస్తుతం 64 టీఎంసీల నీరు ఉంది. నిజాం సాగర్ ప్రాజెక్టులోకి 50 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా 43 వేల క్యూసెక్కులను వదులుతున్నారు. 17 టీఎంసీల సామర్థ్యానికి గాను ప్రాజెక్టులో 12 టీఎంసీల నిల్వ ఉ ంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని మేడిగడ్డ బ్యారేజీకి 5.66 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా 85 గేట్లను ఎత్తి, అంతే నీటిని దిగువకు పంపిస్తున్నారు. భద్రాచలం వద్ద గోదావరి నీటి మట్టం 34 అడుగులకు చేరింది. ఇక కృష్ణా నదిపై గద్వాల జిల్లాలో ఉన్న జూరాల ప్రాజెక్టుకు లక్ష క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా.. 11 గేట్ల ద్వారా 77,946 క్యూసెక్కులు, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 38,818 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. శ్రీశైలానికి 1,78,101 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది. మూడు గేట్లను ఎత్తి 79,269 క్యూసెక్కులను, రెండు విద్యుత్ కేంద్రాల ద్వారా 65,807 క్యూసెక్కులను నాగార్జున సాగర్‌కు విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్‌కు 1,45,076 క్యూసెక్కుల ఇన్ ఫ్లో ఉంది. ప్రాజెక్టు గేట్లను ఐదడుగుల మేర ఎత్తి 1,70,588 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ప్రాజెక్టు సామర్థ్యం 312 టీఎంసీలు కాగా ప్రస్తుతం 303 టీఎంసీల నీరు ఉంది.

**ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లో భారీ వర్షం..**

శనివారం ఉదయం నుంచి ఆదివారం ఉదయం వరకు ఆదిలాబాద్ జిల్లాలోని 12 మండలాల్లో అతి భారీ వర్షపాతం నమోదైంది. జిల్లాలోని తాంసిలో 17.2, తలమడుగులో 16.4, మావలలో 16, సాత్నాలలో 15.6, సిరికొండలో 14.8, గుడిహత్నూర్‌లో 14.7, ఆదిలాబాద్ అర్బన్ మండలంలో 14.4, ఇంద్రవెల్లిలో 13.7, బోరాజ్‌లో 13.6, జైనథ్‌లో 13, ఇచ్చోడలో 12.6, ఆదిలాబాద్ రూరల్‌లో 12.6 సెం.మీ. వర్షపాతం నమోదైంది. నిర్మల్ జిల్లాలో ఆదివారం వర్షాలు దంచి కొట్టాయి. సారంగాపూర్ మండలంలో 13 సెం.మీ, తానూర్ మండలంలో కూడా 10 సెం.మీ వర్షపాతం నమోదైంది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్‌లో ఆదివారం రాత్రి 8.50 నుండి 10 గంటల వరకు భారీ వర్షం కురిసింది. వికారాబాద్ జిల్లా తాండూరులో ఆదివారం సాయంత్రం జోరువాన కురిసింది. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ఆదివారం రాత్రి తేలికపాటి జల్లులు కురిశాయి.

**జలపాతంలో గల్లంతైన యువకుడి మృతి..**

మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం ఏడుబావుల జలపాతంలో గల్లంతైన యు-వకుడి మృతదేహం ఆదివారం లభ్యమైంది. ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలం జన్నారం గ్రామానికి చెందిన పామర్తి ప్రేమ్‌కుమార్(23) శనివారం ఏడుబావులకు వచ్చాడు. అక్కడ సెల్ఫీ దిగే క్రమంలో జలపాతంలో పడిపోయాడు.

**నేడు, రేపు అతి భారీ వర్షాలు**

రాష్ట్రంలో సోమ, మంగళవారాల్లో కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, ములుగు జిల్లాల్లో అతి భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. భూపాలపల్లి జిల్లాకు ఆరెంజ్.. ఆదిలాబాద్, హన్మకొండ, కామారెడ్డి, ఖమ్మం, ఆసిఫాబాద్, మంచిర్యాల, మెదక్, నిర్మల్, సంగారెడ్డి, సూర్యాపేట, వికారాబాద్, వరంగల్ జిల్లాలకు యెల్లో అలర్ట్ జారీ చేసింది.. ఈ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

ప్రజా దీవెన
సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

# పోలీస్ జాగిలం (పింకీ)కి ఘనంగా అంతిమ వీడ్కోలు

**పోలీస్ శాఖకు వెన్ను దన్నుగా నిలిచిన "పింకీ"**

**12 సంవత్సరాలు సేవలందించి అనారోగ్యంతో మృతి**

**సేవలను కొనియాడిన అధికారులు**

**అధికార లాంఛనాలతో అంత్యక్రియలు**

**పోలీసు జాగిలానికి అధికారుల కన్నీటి వీడ్కోలు**



**ప్రజాదీవెన నల్గొండ :** విధి నిర్వహణలో అలుపెరుగని సేవలందించిన నేర పరిశోధనలో సాటి లేని జాగిలం.. వాసన పసిగట్టిందంటే వదిలి పెట్టని నైజం. అనేక కీలక కేసులలో నేరస్థులను డిటెక్ట్ చేసి పోలీస్ శాఖకు వెన్ను దన్నుగా నిలిచి దాదాపు 12 సంవత్సరాల కాలం పాటు విధి నిర్వహణలో విశేష సేవలు అందించి అనారోగ్య కారణంగా ఆదివారం మరణించింది. పింకీ మరణం పట్ల జిల్లా ఎస్పీ ఎస్పీ శరత్ చంద్ర పవార్ విచారణ వ్యక్తం చేశారు. జిల్లా పోలీస్ శాఖలో డాగ్ స్క్వాడ్లో విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ జాగిలం పింకీ అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం తుది శ్వాస విడిచింది.

2014 సంవత్సరంలో ఐఐటీ మొయినాబాద్ లో 9 నెలల పాటు డాగ్ హ్యాండ్లర్ నాగరాజు తో పాటు శిక్షణ పొంది శిక్షణా కాలంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించింది.

**పింకీ సాధించిన ఘనతలు ఇవే...**

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో విధినిర్వహణలో భాగంగా నల్లగొండ 1 టౌన్ పరిధిలో బొట్టుగూడలో ఒక వ్యక్తిని ముక్కలు ముక్కలుగా చేసి పలు చౌరస్తాలలో తల మొండెం వేరు చేసిన సంచలన హత్య కేసులో కీలకమైన పాత్ర పోషించింది. నల్లగొండ జిల్లా కేంద్రం లో జూలకంటి ఇంద్ర రెడ్డి ఫంక్షన్ హాల్ వద్ద జరిగిన 1కోటి 40 లక్షల రూపాయల చోరీ కేసులో గంటల వ్యవధిలో నిందితుల జాడలను తెలిపింది.గుండాల మండలం లోని వంగాల గ్రామం లో ఒక వ్యక్తిని చంపి బావిలో పడవేసిన వారం రోజుల తరువాత విషయం తెలుసుకున్న తరువాత ఈ డాగ్ తో అన్వేషణ చేస్తే నిందితుల ఇండ్ల లోకి వెళ్లి పసిగట్టింది.ఇలా పింకీ విధినిర్వహణలో చేసిన సేవలు మరువలేనివి.

విధి నిర్వహణలో అనేక సేవలు అందించిన పింకీ జాగిలం భౌతిక కాయానికి జిల్లా ఎస్పీ సూచనల మేరకు అడిషనల్ ఎస్పి రమేష్ పూలమాల వేసి నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించి అధికార లాంఛనాల తో అంత్య క్రియలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డిఎస్పి శ్రీనివాసులు, ఆర్ఐ సంతోష్, ఆర్ ఎస్ .ఐ రాజీవ్, డాగ్ హ్యాండ్లర్ నాగరాజు, డాగ్ స్క్వాడ్ సిబ్బంది కరుణాకర్, సంపత్, సతీష్, గోపాల్, మహేంద్ర, నరేష్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి పోరాటాలకు సిద్ధం కావాలి

**సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు నాంపల్లి చంద్రమౌళి**




**ప్రజా దీవెన నాంపల్లి :** మండల కేంద్రంలో సిపిఐ(ఎం) మండల కమిటీ సమావేశం ఆదివారం రోజున సిపిఐ కార్యాలయంలో కామ్రేడ్ వాషిపాక ముత్తి లింగం అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పరిష్కారం కోసం సిపిఎం ఇంటింటికి సిపిఎం కార్యక్రమం తీసుకొని ఆయా గ్రామాలలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు సిద్ధం కావాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మౌలిక సదుపాయాలు అన్ని గ్రామాల్లో పరిష్కారమయ్యేంతవరకు ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు కేంద్ర ప్రభుత్వ మతోన్మాద ప్రజా వ్యతిరేక విధానాలకు పోరాటం చేయాలని యువత మహిళలు ముందు బాగాన నిలిచి పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన అన్నారు వర్షాకాలం కారణంగా పరిసరాలు అపరిశుభ్రంగా మారి గ్రామీణ ప్రాంతాల్లో విష జ్వరాలు ప్రబలి ప్రమాదం ఉంది కాబట్టి ముందు జాగ్రత్తగా ఆయా గ్రామ కార్యదర్శులు వైద్య అధికారులు క్యాంపులు పెట్టి అవగాహన కల్పించి జాగ్రత్తగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు రాబోయే ఎన్నికల్లో సిపిఎం ఆయా శాఖల్లో పోటీ చేస్తుందని అన్నారు గతంలో ఇంటి స్థలాల కోసం పోరాటం చేసిన గట్ల మల్లేపల్లి మేళ్లవాయి గ్రామాల్లో లేఅవుట్ తీసి తక్షణమే ఇంద్రిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని గ్రామీణ ప్రాంతాల్లో అసంపూర్తిగా ఉన్న సిసి రోడ్లు డ్రైనేజీ సమస్యలు పూర్తి చేయాలని లక్ష్మాపురం ప్రాజెక్టు భూనిరిసితులకు నష్టపరిహారం ఇచ్చి త్వరితగత్న రిజర్వాయర్ పూర్తి చేయాలని అన్నారు శేషు లేటు వాగు రిజర్వాయర్ని చేయాలని పసునూరు పెద్ద చెరువు రిజర్వాయర్ చేయాలని డిమాండ్ చేశారు పిలుపునిచ్చారు

ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కొమ్ము లక్ష్మయ్య నాంపల్లి రమణ పల్లెటి వెంకటయ్య గడ్డం గురుమూర్తి కొమ్ము ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత విద్యకు సాటి లేనిది "బిఆర్ఏఓయు"

**బిఆర్ఓయూ లో అడ్మిషన్లకు ఈనెల 30 వరకు గడువు**

**యూనివర్సిటీ అందిస్తున్నా అవకాశాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి**

**అడ్మిషన్ల ప్రక్రియలో ఉమ్మడి నల్లగొండ జిల్లా ను ప్రథమ స్థానంలో నిలపాలి**

**జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బి. ధర్మానాయక్**




**ప్రజాదీవెన నల్గొండ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 2025-26 విద్యా సంవత్సరానికి డిగ్రీ, పీజీ కోర్సులలో అతి తక్కువ పీజులతో అడ్మిషన్లు పొందెందుకు ఈనెల 30 వ తేదీ చివరి గడువు ఉందని యూనివర్సిటీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బి. ధర్మానాయక్ తెలిపారు. నల్లగొండ లోని యూనివర్సిటీ రీజినల్ సెంటర్ లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ ధర్మానాయక్ మాట్లాడుతూ అతి తక్కువ పీజుతో దేశంలో ఏ యూనివర్సిటీ అందించని ఉన్నత విద్యను కేవలం బిఆర్ఓయు లో బిఎ, బికాం, బిఎస్ సి, ఎంఎ, ఎంకాం, ఎం ఎస్ సి, డిప్లొమా కోర్సులలో చదువుకునేదుకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడం కోసం యూనివర్సిటీ విసి డాక్టర్ గంట చక్రపాణి తీసుకున్న నిర్ణయంతో సమత' ఫ్రీషిపు నిపుణ ఫెలోషిప్ లు ఇవ్వబోతున్నామన్నారు. సమత ఫ్రీషిప్ ఆదివాసీలు, ప్రాచీన గిరిజనులు, ట్రాన్స్ జెండర్ ప్రజలు, శారీరక వికలాంగులు దివ్యాంగులకు ఉచిత విద్యను అందించబోతున్నామని తెలిపారు. ఇప్పటివరకు దేశంలో ఏ విశ్వవిద్యాలయం కూడా ఈ ప్రయత్నం చేయలేదు. దీనివల్ల తెలంగాణలో ట్రాన్స్ జెండర్ తోపాటు దివ్యాంగులు, గోండు కోయ, చెంచు ఆదివాసులు ఎలాంటి ఫీజు లేకుండా ఉన్నత చదువులు చదువుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.అదేవిదంగా వివిధ కారణాల చేత తమ విద్యను మధ్యలో వదిలేసిన వారు, ముఖ్యంగా గృహిణిలు, ఉద్యోగస్తులు అదేవిదంగా ఉన్నత విద్యను అభ్యసించలనే ఆసక్తి ఉన్నవారు ఎవరైనా యూనివర్సిటీ అందిస్తున్నటువంటి చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఇంటెర్మీడియేట్ లేదా రెండు సంవత్సరాలు ఐటిఐ, ఓపెన్ ఇంటర్, 10o2 కోర్సు చదివిన వాళ్ళు పాలిటెక్నిక్ కోర్సు ఉత్తీర్ణుల్కైన విద్యార్థులు అడ్మిషన్ తీసుకోవచ్చన్నారు. వెబ్ సైట్లో దరఖాస్తు చేసుకొని మీరు ఎంచుకున్న స్టడీ సెంటర్లో సంప్రదించాలన్నారు. సర్టిఫికెట్స్ వెరిఫై చేయించుకున్న తరువాత ట్యుషన్ ఫీజు చెల్లించవచ్చన్నారు. బిఎ. బికాం. బిఎస్ సి ద్వితీయ, తృతీయ సంవత్సర విద్యార్థులు కూడా ట్యూషన్ ఫీజు చెల్లించాలన్నారు. డిగ్రీ, పీజీ రెండవ, మూడోవ సంవత్సర విద్యార్థులు కూడా ట్యూషన్ ఫీజు చెల్లించాలన్నారు. అడ్మిష ప్రక్రియలో ప్రతి సంవత్సరం ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రథమ స్థానంలో ఉంటుందని అదే స్ఫూర్తిని అందరు కొనసాగించి అత్యధిక మంది అర్హులైన వారు అడ్మిషన్ చేసుకునేలా చూడాలన్నారు.ఈ సమావేశంలో రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్ బొజ్జ అనిల్ కుమార్, ఎన్జి కళాశాల అకాడమీ కోఆర్డినేటర్ డాక్టర్ పరంగి రవి, ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల కోఆర్డినేటర్ డాక్టర్ రాజారామ్, పున్న అంజయ్య,ఉన్నారు.

## తుంగతుర్తి ప్రైవేట్ ఆస్పత్రిలో 26 ఏళ్ల గర్భిణీ మహిళ మృతి

# సంఘటనపై ఐఎంఎ విచారణ



**ప్రజాదీవెన, తుంగతుర్తి:** తుంగతుర్తి మండల కేంద్రంలో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న సాయి బాలాజీ ఆస్పత్రిలో శని వా రం 26 సంవత్సరాల గర్భిణీ మహిళా అబార్షన్ చేయడం వల్ల మృతి చెందిన సంఘటనపై సుమోటోగా తెలంగాణ మెడికల్ కౌన్సిల్ తీసుకుందని తెలంగాణ మెడికల్ కౌన్సి ల్ వైస్ చైర్మన్ డాక్టర్ గుండగాని శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండ ల కేంద్రంలోని సాయి బాలాజీ ఆ సుపత్రి వద్ద నిర్వహించిన పత్రిక వి లేకరుల సమావేశంలో డాక్టర్ శ్రీని వాస్ మాట్లాడారు. ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న వైద్యశాలలో గర్భిణీ మహిళ మృతి చెందిందని తమకు వివిధ మీడియాల ద్వారా తెలిసిం దని విషయాన్ని పరిశీలించడానికి తాము రావడం జరిగిందని అన్నా రు. ప్రభుత్వం నుండి అన్ని అర్హత లు ఉన్న వైద్యులు చేయాల్సిన వై ద్యాన్ని ఎలాంటి అర్హతలు లేని వా రు నిర్వహించడం ఎంత మాత్రం స హించరాని విషయమన్నారు. ఇ లాంటి వారి చేతుల్లో ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని తాము రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 500 మం ది నకిలీ డాక్టర్లపై కేసు నమోదు చేశామని తెలిపారు. ఈ సంఘటనపై తాము సమగ్ర దర్యాప్తు జరిపి సం ఘటనకు బాధ్యుడైన నకిలీ డాక్టర్ పై కఠిన చర్యలు తీసుకోవడానికి చ ర్యలు చేపడతామని అన్నారు

ఇలాంటి అనుమతి లేని ఆసుపత్రు లను డిఎం అండ్ హెచ్ ఓ తనిఖీ చే సి సీజ్ చేయాల్సి ఉంటుందని అ న్నారు. ఇలాంటి ఆసుపత్రులు ఇం కా ఎన్ని ఉన్నాయో తాము పరిశీలి స్తామని తెలిపారు. సంఘటన జరి గిన సాయి బాలాజీ ఆసుపత్రి లో ఏ విధమైన వైద్యం జరుగుతుందో పరి శీలించాల్సి ఉందని త్వరలో అన్నిం టిని పరిశీలిస్తామని అన్నారు. ఇ లాంటి వారిపై చట్టరీత్యా కఠిన చ ర్యలు తీసుకోవడం జరుగుతుందని డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. డాక్టర్ శ్రీనివాస్ వెంట తెలంగాణ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ విష్ణు ఉన్నారు.

# నల్లగొండ ఫోటోజర్నలిస్టులకు రా ష్ట స్థాయి ఉత్తమ అవార్డులు



**ప్రజా దీవెన, నల్లగొండ:** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట ప్రభుత్వం, పౌర సంబంధాల శాఖ హైదరాబాద్ వా రు నిర్వహించిన ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకొని ని ర్వహించిన పోటీలో నల్గొండ జిల్లా కు చెందిన నలుగురు ఫోటో జర్నలి స్టులకు రైతు భరోసా, రైతులకు బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, చేయూ త, రాజీవ్ యువ వికాసం తదితర విభాగాల్లో తెలంగాణలో ఉత్తమ వార్త చిత్రాలు ఫోటోగ్రఫీ పోటీలలో ముచ్చర్ల విజయ్ కుమార్, ముచ్చ ర్ల శ్రీనివాస్, కారింగు శ్రీనివాస్, కా రింగు వెంకన్న అవార్డులు గెలుపు పొందారు. రాష్ట సమాచార శాఖ మంత్రి పొం గులేటి శ్రీనివాస్ రెడ్డి, స్పెషల్ కమి షనర్ సిహెచ్ ప్రియాంక చేతులమీ దుగా ఈనెల 19న గ్రీన్ పార్క్ హెూ టల్ హైదరాబాద్ లో అవార్డుతో పాటు నగదు పురస్కారాన్ని అందు కోనున్నారు.

# గురజాల వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న మూసీ నది



**శాలిగౌరారం :** కురుస్తున్న భారీ వర్షాలకు మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తుంది. నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం గురజాల యాద్రాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండలం మానాయికుంట గ్రామాల మధ్యనున్న మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తూ పలువురిని ఆకర్షిస్తుంది. ఇప్పటికే శాలిగౌరారం మండలం లోని చెరువులు, కుంటలు నిండి అలుగులు పోస్తున్నాయి. కురుస్తున్న వర్షాలు పంటలకు జీవం పోస్తుండడం తో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు

# ప్రభుత్వ పాఠశాలలను నిలబెట్టుకుందాం



**ప్రజా దీవెన, కోదాడ:** తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వ బడులను నిలబెట్టుకోవాలని తెలంగాణ పౌర స్పందన వేదిక రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలో జిల్లా అధ్యక్షుడు ధనమూర్తి నివాసంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సూర్యాపేట జిల్లాలో కొత్త ప్రభుత్వ పాఠశాలల ఏర్పాటును స్వాగతిస్తున్నామని ఆ పాఠశాలలను ఇరుకైన గదుల్లో కాకుండా ఆకర్షణీయమైన భవనాలలో ప్రారంభించాలన్నారు. దేశంలోనే విద్య ప్రవేటికరణలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉన్నదని ప్రపంచంలో ఏ అభివృద్ధి చెందిన దేశంలో చూసుకున్న విద్య ప్రభుత్వరంగంలోనే కొనసాగుతుందన్నారు. మంచి ప్రతిభ ఉన్న అభ్యర్థులు ఉపాధ్యాయులుగా నియమించబడుతున్నారని ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వ బడులను నిలబెట్టుకోవాలన్నారు. ముఖ్యమంత్రి నుండి అందరూ ప్రజా ప్రతినిధులు అధికారులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో నే చదివించాలన్నారు. మంచి ఉపాధ్యాయులను ప్రోత్సహించి పైరవీకారాలను దూరం పెట్టాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.ఎ. మంగ, రాష్ట్ర కమిటీ సభ్యులు నాగమణి,జిల్లా అధ్యక్షులు ధనమూర్తి, జిల్లా కమిటీ సభ్యులు వీరారెడ్డి, కోదాడ డివిజన్ అధ్యక్షులు వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి వీరబాబు, కోశాధికారి ఖాజామియా, రామమూర్తి,వేంకటేశ్వర రెడ్డి, వెంకట నారాయణ,కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత



**ప్రజా దీవెన నాంపల్లి :** నాంపల్లి పట్టణ కేంద్రం పాస్టర్ కురుపాటి నాగరాజు తండ్రి కురుపాటి సంజీవ రావు ఇటీవల అనారోగ్యానికి గురై ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ కిసాన్ సెల్ మాజీ అధ్యక్షులు కుంభం కృష్ణారెడ్డి కుటుంబాన్ని సందర్శించి కుటుంబ బాగోగులను అడిగి తెలుసుకున్నారు వైద్యుల సలహా మేరకు తగు జాగ్రత్తలను తీసుకోవాలని కుటుంబానికి సూచనలు తెలిపారు అనంతరం కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి టి యు డబ్ల్యూ జే మునుగోడు నియోజకవర్గ ఉపాధ్యక్షులు కామిశెట్టి యాదయ్య నాంపల్లి పట్టణం మాజీ వార్డ్ మెంబర్ పంగ కొండయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు,

# ఓపెన్ యూనివర్సిటీ అడ్మిషన్లలో ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రథమ స్థానం

**ప్రజాదీవెన, నల్గొండ:** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 2 025-26 విద్యా సంవత్సరానికి డి గ్రీ, పీజీ కోర్సులలో అతి తక్కువ పీ జులతో అడ్మిషన్లు పొందెందుకు ఈ నెల 30 వ తేదీ చివరి గడువు ఉం దని యూనివర్సిటీ జాయింట్ డై రె క్టర్ డాక్టర్ బి. ధర్మానాయక్ తెలిపా రు. నల్లగొండలోని యూనివర్సిటీ రీ జినల్ సెంటర్ లో ఆదివారం ఏర్పా టు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ ధర్మానాయక్ మాట్లాడుతూ అతి తక్కువ పీజుతో దేశంలో ఏ యూనివ ర్సిటీ అందించని ఉన్నత విద్యను కేవలం బిఆర్ఓయు లో బిఎ, బికాం, బిఎస్ సి, ఎంఎ, ఎంకాం, ఎం ఎస్ సి, డిప్లొమా కోర్సులలో చదువుకునేదుకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడం కోసం యూనివర్సిటీ విసి డాక్టర్ గం ట చక్రపాణి తీసుకున్న నిర్ణయంతో సమత' ఫ్రీషిపు నిపుణ ఫెలోషిప్ లు ఇవ్వబోతున్నామన్నారు. సమత ఫ్రీషిప్ ఆదివాసీలు, ప్రాచీన గిరిజనులు, ట్రాన్స్ జెండర్ ప్రజలు, శారీరక వికలాంగులు దివ్యాంగు ఆ లకు ఉచిత విద్యను అందించబో తున్నామని తెలిపారు. ఇప్పటివర కు దేశంలో ఏ విశ్వవిద్యాలయం కూడా ఈ ప్రయత్నం చేయలేదు. దీనివల్ల తెలంగాణలో ట్రాన్స్ జెండ ర్ తోపాటు దివ్యాంగులు, గోండు కోయ, చెంచు ఆదివాసు లు ఎలాంటి ఫీజు లేకుండా ఉన్నత చదువులు చదువు కునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అదేవిదంగా వివిధ కా రణాల చేత తమ విద్యను మధ్య లో వదిలేసిన వారు, ముఖ్యంగా గృ హిణిలు, ఉద్యోగస్తులు అదేవిదంగా ఉన్నత విద్యను అభ్యసించలనే ఆ సక్తి ఉన్నవారు ఎవరైనా యూనివ ర్సిటీ అందిస్తున్నటు వంటి చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలన్నారు. ఇంటెర్మీడియేట్ లేదా రెండు సం వ త్సరాలు ఐటిఐ, ఓపెన్ ఇంటర్, 10o2 కోర్సు చదివిన వాళ్ళు పా లిటెక్నిక్ కోర్సు ఉత్తీర్ణులైన విద్యా ర్థులు అడ్మిషన్ తీసుకోవచ్చన్నారు. వెబ్ సైట్‌లో దరఖాస్తు చేసుకొని మీ రు ఎంచుకున్న స్టడీ సెంటర్‌లో సం ప్రదిం చాలన్నారు. సర్టిఫికెట్స్ వెరిఫై చేయించుకున్న తరువాత ట్యుషన్ ఫీజు చెల్లించవచ్చన్నారు. బిఎ. బి కాం. బిఎస్ సి ద్వితీయ, తృతీయ సంవత్సర విద్యార్థులు కూడా ట్యూ షన్ ఫీజు చెల్లించాలన్నారు. డిగ్రీ, పీజీ రెండవ, మూడోవ సంవ త్సర విద్యార్థులు కూడా ట్యూషన్ ఫీజు చెల్లించాలన్నారు. అడ్మిష ప్రక్రి యలో ప్రతి సంవత్సరం ఉమ్మడి న ల్లగొండ జిల్లా ప్రథమ స్థానంలో ఉం టుందని అదే స్ఫూర్తిని అందరు కొ నసాగించి అత్యధిక మంది అర్హులై న వారు అడ్మిషన్ చేసుకునేలా చూ డాలన్నారు. ఈ సమావేశంలో రీజినల్ కోఆర్డినే టర్ డాక్టర్ బొజ్జ అనిల్ కుమార్, ఎ న్జి కళాశాల అకాడమీ కోఆర్డినేటర్ డాక్టర్ పరంగి రవి, ప్రభుత్వ మహి ళ డిగ్రీ కళాశాల కోఆర్డినేటర్ డాక్టర్ రాజారామ్,పున్న అంజయ్య ఉ న్నారు.

## వల్లపు వెంకన్న మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు



**ప్రజా దీవెన, కోదాడ:** నడిగూడెం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వల్లపు వెంకన్న మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని, ఆయన మరణం బాధాకరమని, కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు , ఆదివారం మృతుని నివాస గృహానికి వెళ్లి పార్థివ దేహాన్ని సందర్శించి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పూలమాలలు ఉంచి నివాళులర్పించారు అనంతరం ఆమె మాట్లాడుతూ వల్లపు వెంకన్న మృతి బాధాకరమని ఆయన మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని గ్రామములో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు మృతుడు వెంకన్న కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండదండలుగా ఉండి వారి కుటుంబాన్ని ఆదుకుంటామని తెలిపారు అనంతరం మృతిని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు ఆమె వెంట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీను ,మాజీ ఎంపీటీసీ గుండు చిన్న శ్రీను , మాజీ వార్డ్ నెంబర్లు పల్లపు శీను ,వల్లెపు శ్రీను ,నాయకులు పల్లపు భూపాల్, ఉపతల శ్రీను, పెద్ద తిరుమలి, కుంజ మురళి, సందీప్, శ్రీకాంత్, శేఖర్ ,మహేష్, చంటి ,సత్యం ,వీరబాబు, వీరస్వామి నాగరాజు ,తదితరు నివాళులర్పించారు

## బండారు మహేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం




**శాలిగౌరారం :** నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండల కేంద్రానికి చెందిన కబడ్డీ క్రీడాకారుడు బండారు మహేష్ అకాల మరణం పట్ల పలువురు స్పందించి ఆర్థిక సాయం చేశారు. శాలిగౌరారం గ్రామానికి చెందిన తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వ అదనపు చీఫ్ సెక్రెటరీ డాక్టర్ కూతాటి గోపాల్ చిన్న వయసులో మహేష్ అకాలంగా మృతి చెందడం పట్ల విషయం తెలుసుకుని మానవత్వం తో మహేష్ కుటుంబ సభ్యులకు 20 వేల రూపాయలను ఆర్థిక సహాయంగా పంపించారు. శాలిగౌరారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుతాటి సోమయ్య,చంద్రయ్య ల ఆధ్వర్యంలో గోపాల్ పంపించిన రూ. 20 వేల రూపాయలను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు మహేష్ కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని కుతాటి గోపాల్ తెలియజేసినట్లు తెలిపారు. శాలిగౌరారం గ్రామానికి చెందిన నిమ్మల రామ్మూర్తి, నిమ్మల నాగరాజు,నిమ్మల శ్రీనివాస్,నిమ్మల నరేష్, నిమ్మల సురేష్ లు కలిసి 10 వేల రూపాయలు, భైరవునిబండ గ్రామానికి చెందిన ఈదులకంటి శంకర్ 10 వేలు, లండన్ లో విద్య నభ్యసిస్తున్న శాలిగౌరారం గ్రామానికి చెందిన లోడే శివ, బుడిగె కార్తీక్, గంట శివ ప్రసాద్ లు కలిసి 15 వేలు, పెంబళ్ల బిక్షం, జమ్ము రమేష్, నిమ్మల రాములు, సుల్తాన్ లక్ష్మమ్మ ఒక్కొక్కరు 50 కిలోల చొప్పున బియ్యం కుటుంబ సభ్యులకు అందజేశారు.

## మాజీ ఎంపీటీసీ సుగుణమ్మ మృతి



**శాలిగౌరారం :** శాలిగారాల మండలం చిత్తలూరు గ్రామ మాజీ ఎంపీటీసీ సిపిఎం పార్టీకి చెందిన చామల సుగుణమ్మ(80) అనారోగ్యం మరణించింది, ఈమె చిత్తలూరు గ్రామ అభివృద్ధికి ఎంతో కృషి చేసిందని సిఎంపీ నాయకులు ఒక సంతాప ప్రకటనలో పేర్కొన్నారు. సుగుణమ్మ భౌతిక ఖాయం పై పలువురు పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ కార్యదర్శి కొండేటి సైదులు,మాజీ సర్పంచ్ గుడిపల్లి రాంరెడ్డి, నాయకులు రాచమల్ల అంజమ్మ, యాదగిరి, శ్యామల గీత,శంకరయ్య, వీరనాయకం వీరయ్య,సిపిఎం సీనియర్ నాయకులు ఎర్ర సాంబయ్య,మాజీ సర్పంచ్ బొమ్మగాని రవి,మాజీ ఆప్షన్ మెంబర్ దాసరిదేవచిత్తం, గుడిపల్లి లీలావతి,సామాజిక కార్యకర్త అల్లె రాములు ఉన్నారు.

## రేవంత్ రెడ్డి పాలనలో బీసీలకే అధికారం



**ప్రజా దీవెన నాంపల్లి :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనలో రానున్న స్థానిక ఎన్నికలలో బీసీలకే అధికారం రాబోతుందని 42% అమలు చేయుటకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పోరాటాలు చేస్తున్నాడని శాలివాహన కుమ్మర సంఘం రాష్ట్ర నాయకులు శేషరాజు బిక్షమయ్య అన్నారు ఆయన ఆదివారం రోజు న చిలుకూరు మండల కేంద్రంలోనీ స్థానిక వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో శాలివాహన సంఘం నాయకులు రవి ,కుమారి ల కుమార్తె కుసుమాంజలి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు అనంతరం ప్రజా దీవెన ప్రతినిధితో మాట్లాడుతూ స్థానిక ఎన్నికలు త్వరలో జరుగుతాయని దీనికి కొన్ని చిక్కుముడు లుఉన్నాయి త్వరలో పరిష్కారం చేయుటకు ముఖ్యమంత్రి పార్లమెంట్ ద్వారా పరిష్కారం చేయుటకు అహర్నిశలు కృషి చేస్తున్నారని ఆయన అన్నారు స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలతో పాటు శాలివాహన కుమ్మర సంఘం నాయకులు పోటీ చేయుటకు సిద్ధం కావాలని కోరారు బీసీలకు 42 శాతం అమలయితే రాజ్యాధికారం పొంది గ్రామాలను అభివృద్ధి చేయుటలో బిసి ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు శాలివాహన విద్యార్థి సంఘాలు ఏకమై ఉద్యోగ అవకాశాలు పొందాలని కోరారు ఈ కార్యక్రమంలో శాలివాహన సంఘం నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి కనకయ్య నాయకులు శేషరాజు శ్రీనివాస్ శేష రాజు లక్ష్మి నరసింహ దాస్, మాచర్ల దాసు శేషరాజు హరిప్రసాద్ దాసు నరేందర్ బొడ్డుపల్లి మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి, ముత్యాలమ్మ బోనాల వేడుకలు



**ప్రజా దీవెన నాంపల్లి :** నాంపల్లి మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయం అంగడి బజార్లో ఆదివారం రోజున పట్టణ మాజీ సర్పంచ్ విజయకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర కాంగ్రెస్ కిసాన్ సెల్ మాజీ అధ్యక్షులు కుంభం కృష్ణారెడ్డి అధ్యక్షతన ముత్యాలమ్మ బోనాలు శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ఆలయం వద్ద ఏర్పాటుచేసిన కోట్లు కొట్టే కార్యక్రమంలో యువత ఉత్సాహంగా పాల్గొన్నారు పోటాపోటీగా పుట్లు కొట్టే వేడుకలు అందర్నీ ఆకట్టుకున్నాయి శ్రీకృష్ణునీ వేషాలతో డీజే పాటలతో ఆనందంగా ఉత్సాహంగా వేడుకలు నిర్వహించారు అనంతరం ముత్యాలమ్మ బోనాలను పట్టణ శాలువా కుమ్మర సంఘం నాయకులు కామిశెట్టి యాదయ్య గృహం నుండి సర్కార్ బోనంతో ప్రారంభించి కోట మైసమ్మ దేవతకు డమరుకంతో ప్రార్థన చేసి అమ్మవారికి బోనం అర్పించారు గాలె%శీ% క లింగస్వామి పెంటయ్య చేసిన గానం అందరిని ఆకట్టుకుంది మహిళలు కొలుపులతో డీజే పాటలతో గ్రామం మార్మోగి ంది వెంటనే బొడ్రాయి వద్దకు చేరుకొని మొక్కుబడులు తీర్చుకున్నారు ఈదమ్మ దేవాలయంలో నైవేద్యం అర్పించి ముత్యాలమ్మ వద్దకు ఎడ్లబండ ద్వారా బోనాలను వరుస క్రమంలో వెళ్లి అమ్మవారికి ప్రదక్షిణలు జరిపి మొక్కలు తీర్చుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్దిరెడ్డి మోహన్ రెడ్డి పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి సింగిల్ విండో డైరెక్టర్ బెల్ది సత్తయ్య పట్టణ మాజీ ఉ పసర్పంచ్ చాంద్ పాషా సింగిల్ విండో మాజీ చైర్మన్ నాంపల్లి హనుమంతు జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జి గురుపాదం మండల శాఖ అధ్యక్షులు గడ్డం వెంకటేశ్వర్లు , గాదెపాక రవీందర్ పట్టణ మాజీ ఉపసర్పంచ్ గాదెపాక రాములు కాంగ్రెస్ నాయకులు గాదే పాక రమేష్ సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి బిజెపి జిల్లా నాయకులు చిరుమామిళ్ల గిరిబాబు అడ్వకేట్లు కోరే కిషన్ శ్రీను తదితరులు పాల్గొన్నారు

## గాంధీ జయంతి నాటికి అందుబాటులోకి లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలు



**ప్రజా దీవెన, హైదరాబాద్:** భూస మస్యలకు ఓరకంగా ప్రతిబంధకం గా నిలిచిన సర్వేయర్ ల కొరత తీ ర్చేందుకు తెలంగాణ ప్రభుత్వం క సరత్తు ప్రారంభించింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్రంలో లై సెన్స్ డ్ స ర్వేయర్ల సేవలను అక్టోబర్ 2వ తేదీ గాంధీ జయంతి నాటికి అందుబా టులోకి తీసుకువస్తామని రాష్ట్ర రె వెన్యూ, హౌ సింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులే టి శ్రీనివాసరెడ్డి కీలక ప్రకటన చేశా రు. ఇప్పటికే ఇందుకు సంబంధించి మొదటి విడత సర్వేయర్ల శిక్షణ పూర్తయిందని రెండవ విడత శిక్షణ 23 జిల్లా కేంద్రాల్లో ఈనెల 18వ తే దీ నుంచి ప్రారంభించనున్నట్లు వెల్ల డించారు. అభ్యర్థులు ఆయా జిల్లా ల్లో 18వ తే దీ ఉదయం 10 గంట ల లోపు సర్వే విభాగం అసిస్టెంట్ డై రెక్టర్ కు రిపోర్ట్ చేయాలని సూచిం చారు. లైసెన్స్ డ్ సర్వేయర్ల నియామకంపై ఆదివారం అధికారులతో సమీక్ష ని ర్వహించారు. ఈ సందర్భంగా మం త్రి మాట్లాడుతూ భూభారతి చట్టం లో రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే మ్యాప్ తప్పనిసరి చేసిన నేపధ్యం లో ఇందుకు అవసరమైన లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలను గాంధీ జయం తి రోజునాటికి అందుబాటులోకి తీ సుకువస్తున్నామని తెలిపారు. ఇందుకు సంబంధించి మే 26 నుం చి జూలై 26 వరకు 50 పనిదినాల్లో ఆయా జిల్లా కేంద్రాల్లో ఏడు వేల మందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని, గత నెల 28, 29 తేదీల్లో జెఎన్‌టి యు ఆధ్వర్యంలో ల్యాబ్ ప్రాక్టికల్ పరీక్ష నిర్వహించి ఫలితాలు ప్రకటిం చామని తెలిపారు. ఈ పరీక్షలో ఉ త్తీర్ణులైన అభ్యర్థులకు 40 రోజుల పాటు అప్రెంటిస్ శిక్షణను కూడా ప్రా రంభించడం జరిగిందని తెలిపారు. ఈ శిక్షణ పూర్తయిన వెంటనే వీరికి లైసెన్స్ జారీ చేయనున్నట్లు వెల్లడిం చారు. వీరి సేవలను పారదర్శకంగా ని ర్వ హించడానికి వీలుగా సర్వే మాన్యు వల్ ను రూపొందించాలని అధికా రులకు సూచించారు. రెవెన్యూ, స ర్వే విభాగానికి మధ్య అవినాభావ సంబంధం ఉందని సర్వే విభాగం బ లోపేతం తోనే రెవెన్యూ వ్యవస్థలో మెరుగైన సేవలు అందించగలుగు తామని దీనిని దృష్టిలో పెట్టుకొని సర్వేవిభాగాన్ని బలోపేతం చేస్తు న్నామని తెలిపారు. గత పదేళ్ళలో సర్వే విభాగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందన్నారు.

## లయన్స్ క్లబ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి




**కట్టంగూర్ :** గ్రామీణ ప్రాంతాల్లో లయన్స్ క్లబ్ స్వచ్ఛందంగా ఏర్పాటు చేస్తున్న వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శాలిగౌరారం సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. కొండల్ రెడ్డి అన్నారు. లయన్స్ క్లబ్ అఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో సూర్యాపేట లయన్స్ కంటి ఆసుపత్రి వారి సహకారం తో మండలం లోని ఈదులూరు గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంను సీఐ కొండల్ రెడ్డి సూర్యాపేట కంటి ఆసుపత్రి ఛైర్మెన్, మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్బంగా సీఐ కొండల్ రెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజకలకు సేవలు అందిచడంలో లయన్స్ క్లబ్ లు ముందండం అభినందనీయమన్నారు. మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్ మాట్లాడుతూ తమ హాస్పిటల్ ఆధ్వర్యంలో లో ఎంతో మంది పేద వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేస్తున్నామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో కంటి సమస్యలతో బాధ పడుతున్నావారు క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి కంటి వైద్య శిబిరం లో పాల్గొని చికిత్సలు చేయించుకోవాలని కోరారు. ఈ వైద్య శిబిరం లో 150 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 25 మందికి ఆపరేషన్ చేయడానికి గుర్తించి సూర్యాపేట ఆసుపత్రి తీసుకువెళ్లారు, ఈ కార్యక్రమం లో జిల్లా జి ఎం టి కోఆర్డినేటర్ గుడిపూడి వెంకటేశ్వరరావు, పటేల్ నరసింహారెడ్డి, జోన్ చైర్మన్ బుడిగ శ్రీనివాసులు, డీసీ మెంబర్ డెంకల సత్యనారాయణ, ఎర్ర శంబులింగారెడ్డి, క్లబ్ అధ్యక్షులు చిక్కు శేఖర్,కార్యదర్శి గుడిపాటి శివప్రసాద్, ఉపాధ్యక్షులు రెడ్డిపల్లి సాగర్, కల్లూరు వెంకటేశ్వర్లు,సహాయ కార్యదర్శి బసవోజు వినోద్,సభ్యులు తవిడబోయిన నరసింహ, జిల్లా ఉపేందర్, కక్కిరేని నవీన్, రాపోల్ వెంకటేశ్వర్లు, ఆకవరం బ్రహ్మాచారి,నకిరేకంటి శంకర్, పున్న సుందర్, చెరుకు శ్రీనివాస్,కంటి హాస్పిటల్ విజన్ టెక్నీషియన్ బంగారు స్వాతి, క్యాంప్ ఇంచార్జి బాణాల వీరేంద్ర చారి గ్రామస్థులు పాల్గొన్నారు.

## తమ్మర వాగులో గుర్రపు డెక్క ఆకును తొలగించటం పట్ల హర్షం



**ప్రజా దీవెన, కోదాడ:** తమ్మర వాగులో మొలసిన గుర్రపు డెక్క ఆకును అధికారులు తొలగించటం పట్ల కోదాడ సామాజిక ఉద్యమకర్త సయ్యద్ బషీరుద్దీన్ హర్షం వ్యక్తం చేశారు కోదాడలో ఇటీవల కురిసిన వర్షాల వలన కోదాడ పెద్ద చెరువు నిండి అడుగు ద్వారా ఉధృతంగా వరద ప్రవహించటంతో తమ్మర వాగు ప్రమాదకరంగా మారి శిరిడి సాయి నగర్ ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు వరద ప్రవాహానికి వాగులో ఉన్న గుర్రపు డెక్క ఆకు నీటిని అడ్డుకోవడంతో వాగు పరివాహక ప్రాంతం వెంట ఉన్న నివాసగృహాలలోకి నీరు వెళ్లి ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు దీంతో సంబంధిత అధికారులు లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారని గుర్తు చేశారని వారికి ధన్యవాదాలు తెలిపారు జెసిపిల సహాయంతో మున్సిపల్ అధికారులు టన్నులకొద్దీ గుర్రపు డెక్కన్ ఆకును తొలగించటం సంతోషకరమని ఈ పర్యవేక్షణలో తప్పనిసరిగా కొనసాగించాలని తెలిపారు

# వాలీబాల్ రాష్ట్ర స్థాయి క్రీడలకు గుట్ట బాలుర హైస్కూల్ అఖిల్ ఎంపిక





**ప్రజా దీవెన, యాదగిరిగుట్ట :** యాదగిరిగుట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎం. అఖిల్ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారని యాదగిరిగుట్ట మండల విద్యాశాఖ అధికారి శరత్ యామిని తెలిపారు. భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహించిన ఇంటర్నేషనల్ స్కూల్ స్పోర్ట్స్ ఫెడరేషన్ వాలీబాల్ అండర్ 15 విభాగంలో అఖిల్ అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, యాదగిరిగుట్ట మండల విద్యాశాఖ అధికారి శరత్ యామిని, వ్యాయామ ఉపాధ్యాయురాలు బళ్లారి సుజాత పాఠశాల బృందం విద్యార్థి అఖిల్ ను అభినందించారు. విద్యార్థులలో క్రీడలు పోటీ తత్వాన్ని నింపుతాయని చెప్పారు. వ్యాయామ ఉపాధ్యాయురాలు సుజాత విద్యార్థులను సుశిక్షితులైన క్రీడాకారులుగా తీర్చిదిద్దుతున్నారని ప్రశంసించారు.

# బెస్ట్ ఎన్.ఎస్.ఎస్ వాలంటరీగా కృతిక



**ప్రజా దీవెన, వరంగల్ :** కాకతీయ విశ్వవిద్యాలయం బీటెక్ ఫైనలియర్ విద్యార్థిని కృత్తిక ప్రియకు బెస్ట్ ఎన్.ఎస్.ఎస్ వాలంటరీ ప్రశంసా పత్రాన్ని ఈనెల 15న హనుమకొండ కలెక్టర్ స్నేహా షబరీష అందజేశారు. కాకతీయ విశ్వవిద్యాలయం నుండి బెస్ట్ ఎన్.ఎస్.ఎస్ వాలంటరీ గా గుర్తింపు పొందినందుకు ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ కె. బిక్షాలు, సూపరిండెంట్ వీరు నాయక్ మరియు బోధన బోధనేతర ఉద్యోగులు అభినందించారు.

# లయన్స్ క్లబ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి : సీఐ కొండల్ రెడ్డి



**ప్రజా దీవెన, కట్టంగూర్ :** గ్రామీణ ప్రాంతాల్లో లయన్స్ క్లబ్ స్వచ్ఛందంగా ఏర్పాటు చేస్తున్న వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శాలిగౌరారం సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. కొండల్ రెడ్డి అన్నారు.లయన్స్ క్లబ్ అఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో సూర్యాపేట లయన్స్ కంటి ఆసుపత్రి వారి సహకారం తో మండలం లోని ఈదులూరు గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంను సీఐ కొండల్ రెడ్డి సూర్యాపేట కంటి ఆసుపత్రి ఛైర్మెన్, మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్బంగా సీఐ కొండల్ రెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజకలకు సేవలు అందిచడంలో లయన్స్ క్లబ్ లు ముందండం అభినందనీయమన్నారు.మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్ మాట్లాడుతూ తమ హాస్పిటల్ ఆధ్వర్యంలో లో ఎంతో మంది పేద వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేస్తున్నామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో కంటి సమస్యలతో బాధ పడుతున్నావారు క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి కంటి వైద్య శిబిరం లో పాల్గొని చికిత్సలు చేయించుకోవాలని కోరారు. ఈ వైద్య శిబిరం లో 150 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 25 మందికి ఆపరేషన్ చేయడానికి గుర్తించి సూర్యాపేట ఆసుపత్రి తీసుకువెళ్లారు,ఈ కార్యక్రమం లో జిల్లా జి ఎం టి కోఆర్డినేటర్ గుడిపూడి వెంకటేశ్వరరావు, పటేల్ నరసింహారెడ్డి, జోన్ ఛైర్మన్ బుడిగ శ్రీనివాసులు, డిసీ మెంబర్ డెంకల సత్యనారాయణ, ఎర్ర శంబులింగారెడ్డి, క్లబ్ అధ్యక్షులు చిక్కు శేఖర్,కార్యదర్శి గుడిపాటి శివప్రసాద్, ఉపాధ్యక్షులు రెడ్డిపల్లి సాగర్, కల్లూరు వెంకటేశ్వర్లు,సహాయ కార్యదర్శి బసవోజు వినోద్,సభ్యులు తవిడబోయిన నరసింహ, జిల్లా ఉపేందర్, కక్కిరేని నవీన్, రాపోల్ వెంకటేశ్వర్లు, ఆకవరం బ్రహ్మాచారి,నకిరేకంటి శంకర్, పున్న సుందర్, చెరుకు శ్రీనివాస్,కంటి హాస్పిటల్ విజన్ టెక్నీషియన్ బంగారు స్వాతి, క్యాంప్ ఇంచార్జి బాణాల వీరేంద్ర చారి గ్రామస్థులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్టలో భక్తుల కోలాహలం

## ధర్మదర్శనానికి 3 గంటలు, స్పెషల్ దర్శనానికి గంట సమయం

## సండే టెంపుల్ కు రూ.58.05 లక్షల ఆదాయం



**ప్రజా దీవెన, యాదగిరిగుట్ట**

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో ఆదివారం భక్తుల కోలాహలం నెలకొంది. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. రద్దీ కారణంగా బస్ బే, ధర్మదర్శన, ప్రత్యేక దర్శన క్యూలైన్లు, ప్రసాద క్యూలైన్లు, ప్రధానాలయ ప్రాంగణం, కల్యాణకట్ట, లక్ష్మీపుష్కరిణి, వ్రత మండపాలు సందడిగా మారాయి. రద్దీతో స్వామివారి దర్శనానికి మూడు గంటలు, స్పెషల్ దర్శనానికి గంట సమయం పట్టింది. ఆలయంలో నిర్వహించిన నిత్యకల్యాణం, బ్రహ్మోత్సవం, సుదర్శన నారసింహ హోమంలో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఇదిలా ఉండగా ఆలయంలో నిత్య పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. ఉదయం సుప్రభాతంతో మొదలై రాత్రి పవళింపు సేవలో ముగిశాయి. ఇక భక్తులు జరిపించిన నిత్య పూజలు, నిత్య కైంకార్యాల ద్వారా ఆదివారం ఆలయానికి రూ.58,05,696 ఆదాయం వచ్చింది. ప్రసాద విక్రయం ద్వారా రూ.19,89,310, కొండపైకి వాహనాల ప్రవేశంతో రూ.6.66 లక్షలు, వీఐపీ దర్శనాల ద్వారా రూ.11.25 లక్షలు, బ్రేక్ దర్శనాలతో రూ.5,49,300 ఇన్ కమ్ వచ్చినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు.

### స్వామివారిని దర్శించుకున్న ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామిని ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్, ఐఏఎస్ అధికారి సురేంద్రమోహన్ దర్శించుకున్నారు. ఫ్యామిలీతో కలిసి గర్భగుడిలో స్వయంభూ నరసింహస్వామిని దర్శించుకుని ప్రధానాలయ ముఖ మంటపంలో స్వామివారి ఉత్సవమూర్తులకు అష్టోత్తర పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన ఆయనకు ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శనం కల్పించారు. అనంతరం ఆశీర్వచన మండపంలో ఆలయ ఉప ప్రధానార్చకులు మాధవాచార్యులు ఆయనకు వేదాశీర్వచనం చేయగా.. ఆలయ ఏఈవో రమేష్ బాబు, సూపరింటెండెంట్ రాజన్ బాబు లడ్డూప్రసాదం, స్వామివారి శేషవస్త్రాలు అందజేశారు.





# సెప్టెంబర్ 19న గుట్టలో 'వడ్డే ఓబన్న' విగ్రహావిష్కరణ

## వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అయిలిమల్లు, జిల్లా అధ్యక్షుడు బాలయ్య



**ప్రజా దీవెన, యాదగిరిగుట్ట :** యాదగిరిగుట్టలో అంబేద్కర్ విగ్రహం పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన 'వడ్డే ఓబన్న' విగ్రహాన్ని సెప్టెంబర్ 19న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య చేతుల మీదుగా ఆవిష్కరించనున్నట్లు వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి అయిలిమల్లు, జిల్లా అధ్యక్షుడు పల్లపు బాలయ్య వెల్లడించారు. ఈ మేరకు ఆదివారం యాదగిరిగుట్టలోని బీర్ల నిలయంలో ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యను కలిసి విగ్రహావిష్కరణకు రావాల్సిందిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సెప్టెంబర్ 19న వడ్డే ఓబన్న విగ్రహం ఆవిష్కరణ అనంతరం స్థానిక లక్ష్మీనర సింహ ఫంక్షన్ హాల్ లో 'వడ్డెర్ల మహాసభ' నిర్వహిం చనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు మల్లేష్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ దానయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు దుర్గయ్య, కోశాధికా రి శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు రాజు, జిల్లా గౌరవాధ్యక్షుడు వెంకటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్, వైస్ చైర్మన్ మహేష్, ప్రచార కార్యదర్శి సంతోష్ కుమార్, ఆలేరు నియోజకవర్గ అధ్యక్షుడు భానుచందర్ ఉన్నారు.

# అభివృద్ధిలో 'ఆలేరు'ను అగ్రగామిగా నిలుపుతా

## ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**ప్రజా దీవెన, యాదగిరిగుట్ట :** గత పదేళ్లుగా అభివృద్ధికి నోచుకోని ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి అగ్రగామిగా నిలుపుతామని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పేర్కొన్నారు. యాదగిరిగుట్టలో రూ.3 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న పాతగుట్ట బీటీ రోడ్డు పనులకు ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ పాలనలో ఆలేరు నియోజకవర్గం అభివృద్ధి అనే పదానికే ఆమడ దూరంలో నిలిచిందని విమర్శించారు. ఇక యాదగిరిగుట్ట ఆలయ పునర్నిర్మాణం పేరుతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం.. యాదగిరిగుట్ట పట్టణాన్ని అతలాకుతలం చేసిందని ఆరోపించారు. అభివృద్ధి పేరుతో ఇండ్లు, షాపులను కూల్చేయడమే కాకుండా.. నిర్వాసితులకు న్యాయం చేయకుండా రోడ్డున పేసిందని ధ్వజమెత్తారు. అస్తవ్యస్త రోడ్డు నిర్మాణాలతో యాదగిరిగుట్ట పట్టణాన్ని రెండుగా విడగొట్టి చిరువ్యాపారుల పొట్టగొట్టారని మండిపడ్డారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రత్యేక ప్రణాళికలతో అభివృద్ధి చేస్తూ.. యాదగిరిగుట్ట పట్టణానికి పూర్వ వైభవం తేవడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. స్థానిక పట్టణ ప్రజలతో పాటు నరసింహస్వామి దర్శనానికి వచ్చే భక్తులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. అందులో భాగంగానే తాగునీటి సదుపాయం, రోడ్డు నిర్మాణాలు, అండర్ డ్రైనేజీ పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టామన్నారు. యాదగిరిగుట్టతో పాటు మిగతా మండలాలను కలిపి గొప్పగా అభివృద్ధి చేసి ఆలేరు నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలుపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంగ సత్యనారాయణ, మాజీ ఉప సర్పంచ్ భరత్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు మల్లేష్ యాదవ్, అనిల్, టౌన్ అధ్యక్షుడు బిక్షపతి, మున్సిపల్ కమిషనర్ లింగస్వామి, మండల నాయకులు హేమేందర్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ గౌడ్, ఆర్ అండ్ బీ, మున్సిపల్ అధికారులు తదితరులు ఉన్నారు.

# అందుబాటులో బుమ్రా!

## ఆసియాకప్ టోర్నీకి బరిలో ..
## శ్రేయాస్, జితేశ్‌కు అవకాశం

ముంబై: ఆసియా కప్ టోర్నీకి భారత జట్టు ఎంపికపై ఊహాగానాలు కొనసాగుతూనే ఉన్నాయి. యూఏఈ వేదికగా సెప్టెంబర్ 9 నుంచి మొదలయ్యే ఆసియా కప్ కోసం మంగళవారం అజిత్ అగార్కర్ నేతృత్వంలోని బీసీసీఐ సెలెక్షన్ కమిటీ జట్టును ఎంపిక చేయనుంది. అయితే గాయాలతో సహవాసం చేస్తున్న స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా.. ఆసియా కప్ టోర్నీకి అందుబాటులో ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీన్ని మరింత బలపరుస్తూ టోర్నీకి అందుబాటులో ఉండబోతున్నట్లు సెలెక్టర్లకు సమాచారమిచ్చినట్టు జాతీయ వార్తా సంస్థలు తమ కథనాల్లో ప్రముఖంగా పేర్కొన్నాయి. దీంతో వెస్టిండీస్ వేదికగా ముగిసిన టీ20 ప్రపంచకప్ టోర్నీ తర్వాత బుమ్రా మళ్లీ టీమ్‌ఇండియా తరఫున టీ20లు ఆడనున్నాడు.

ఇటీవల ఇంగ్లండ్‌తో ముగిసిన అండర్సన్-టెండూల్కర్ టెస్టు సిరీస్‌లో ముందుగా అనుకున్నట్లుగానే ఐదు మ్యాచ్‌ల్లో మూడింటికే పరిమితమైన బుమ్రా.. ఆసియా కప్‌లో బరిలోకి దిగితే భారత్ పేస్ దళం మరింత పదునెక్కే అవకాశముంది.

ఇప్పుడిప్పుడే గాయం నుంచి కోలుకుంటున్న సీనియర్ పేసర్ మహమ్మద్ షమీ లేని లోటును బుమ్రాతో పూడ్చేందుకు సెలెక్టర్లకు ఇది మంచి అవకాశం. దీనికి తోడు కీలక సమయాల్లో ప్రత్యర్థి బ్యాటర్లకు కళ్లెం వేయడంలో ముందుండే బుమ్రా జట్టులో ఉండటం అదనపు బలం కానుంది. భవిష్యత్ సిరీస్‌లను దృష్టిలో పెట్టుకుని బుమ్రాను సెలెక్టివ్‌గా ఆడిస్తున్న టీమ్ మేనేజ్‌మెంట్ అందుకు తగ్గట్లు నిర్ణయం తీసుకునే చాన్స్ ఉంది. టీ20ల్లో ప్రస్తుతం అర్ష్‌దీప్‌సింగ్ ప్రధాన బౌలర్‌గా కొనసాగుతుండగా, హర్షిత్ రానా కీలకంగా ఉన్నాడు. ఇదిలా ఉంటే ఇటీవలి ఐపీఎల్ ఫామ్‌ను పరిగణనలోకి తీసుకుంటే హైదరాబాదీ స్పీడ్‌స్టర్ మహమ్మద్ సిరాజ్‌తో పాటు ప్రసిద్ధ్ కృష్ణ బెర్తులు దక్కించుకునే అవకాశాలను కొట్టిపారేయలేం. మొత్తంగా స్లో పిచ్‌లకు చిరునామా అయిన యూఏఈలో బౌలింగ్ కాంబినేషన్‌పై ఆసక్తి నెలకొన్నది.

**శ్రేయాస్, జితేశ్‌కు చాన్స్:**

ఐపీఎల్‌లో మెరుపులు మెరిపించిన శ్రేయాస్ అయ్యర్, జితేశ్‌శర్మ తిరిగి టీమ్‌ఇండియా టీ20 జట్టులోకి వచ్చే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. ఐపీఎల్‌లో పంజాబ్ జట్టును అయ్యర్ ముందుండి నడిపిస్తే లోయార్డర్‌లో ధనాధన్ బ్యాటింగ్‌తో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) 18 ఏండ్లలో తొలిసారి ఐపీఎల్ టైటిల్ గెలువడంలో జితేశ్ కీలకంగా వ్యవహరించాడు. ఒకవేళ వీళ్ల ఇద్దరిని టీమ్‌కు ఎంపిక చేస్తే అదే సమయంలో ఆల్‌రౌండర్ శివమ్‌దూబే, హార్డ్‌హిట్టర్ రింకూసింగ్‌ను పక్కకు తప్పించాల్సి ఉంటుంది.

స్పిన్ బౌలింగ్‌లో ధాటిగా ఆడటంలో దిట్ట అయిన శివమ్ దూబేతో శ్రేయాస్‌కు పోటీ నెలకొన్నది. తనదైన రోజున ప్రత్యర్థి ఎవరన్నది లెక్కచేయని నైజంతో దూకుడుగా ఆడటంలో శ్రేయాస్ ముందంజలో ఉంటాడు. మరోవైపు సంజూ శాంసన్‌కు రిజర్వ్ వికెట్‌కీపర్‌గా వ్యవహరిస్తున్న ధృవ్‌జురెల్‌ను తప్పించి అతని స్థానంలో జితేశ్‌ను తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. కీలకమైన లోయార్డర్‌లో ఆఖరి వరుస బ్యాటర్లతో కలిసి దూకుడుగా ఆడటంలో జురెల్ కంటే జితేశ్ ఒకింత ముందున్నాడు.









**గిల్, జైస్వాల్ వచ్చేనా!**

శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్ టీ20 టీమ్‌లోకి రావడంపై సందిగ్ధత నెలకొన్నది. ఈ మధ్యే ఇంగ్లండ్‌తో ముగిసిన ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో మెరుగ్గా రాణించిన గిల్, జైస్వాల్ ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నారు. ఒకవేళ ఆసియా కప్ టీమ్‌కు గిల్, జైస్వాల్‌ను పరిగణనలోకి తీసుకుంటే కొద్ది రోజుల తేడాతో స్వదేశం వేదికగా వెస్టిండీస్‌తో మొదలయ్యే టెస్టు సిరీస్‌కు ఎక్కువ సమయం దొరకకపోవచ్చు. సెప్టెంబర్ 28తో ఆసియా కప్ ముగుస్తుండగా, అక్టోబర్ 2 నుంచి అహ్మదాబాద్‌లో విండీస్‌తో తొలి టెస్టు మొదలుకానుంది.

ఈ నేపథ్యంలో రానున్న సిరీస్‌లను దృష్టిలో పెట్టుకుని టెస్టు టీమ్‌లో కీలకమైన గిల్, జైస్వాల్‌ను ఆసియా కప్‌నకు ఎంపిక చేయకపోవచ్చనే వార్తలు వెలువడుతున్నాయి. మొత్తంగా మంగళవారం జరిగే సెలెక్షన్ కమిటీ సమావేశం ద్వారా వీటన్నింటికి సమాధానం దొరకనుంది. చీఫ్ కోచ్‌గా గౌతం గంభీర్ పగ్గాలు చేపట్టిన తర్వాత జరిగిన 15 టీ20ల్లో టీమ్‌ఇండియా 13 విజయాలు సొంతం చేసుకుంది. దీనికి తోడు వచ్చే ఏడాది జరిగే టీ20 ప్రపంచకప్ టోర్నీకి భారత్ ఆతిథ్యమివ్వనున్న క్రమంలో ప్రస్తుత కోర్‌టీమ్‌లో భారీ మార్పులు ఉండకపోవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.



# బాబర్, రిజ్వాన్ ఔట్

## ఆసియాకప్ టోర్నీకి పాక్ టీమ్ ఎంపిక

లాహోర్: ప్రతిష్ఠాత్మక ఆసియాకప్ టోర్నీకి పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) 17 మందితో ఆదివారం తమ జట్టును ప్రకటించింది. ఇటీవలి ఫామ్‌ను పరిగణనలోకి తీసుకుంటూ ఆసియాకప్‌తో పాటు యూఏఈ, అఫ్గానిస్థాన్‌తో జరిగే ముక్కోణపు టీ20 సిరీస్ కోసం టీమ్‌ను ఎంపిక చేసింది. అయితే గత కొంత కాలంగా ఫామ్‌లేమితో జట్టుకు భారంగా మారిన మాజీ కెప్టెన్లు బాబర్ ఆజమ్, మహమ్మద్ రిజ్వాన్‌కు సెలెక్టర్లు మొండిచేయి చూపారు. ముక్కోణపు సిరీస్‌తో పాటు ఆసియా కప్ టీమ్‌లో కూడా ఈ ఇద్దరు స్టార్ బ్యాటర్లు చోటు దక్కించుకోలేకపోయారు. రెండు సిరీస్‌లకు జట్టును ప్రకటిస్తూ పాకిస్థాన్ చీఫ్ కోచ్ మైక్ హెస్సెన్ కీలక వ్యాఖ్యలు చేశాడు.

స్పిన్ బౌలింగ్ ఆడటంలో ఆజమ్ తడబడుతున్నాడని, అతను మరింత మెరుగు అవ్వాల్సింది ఉందని స్పష్టం చేశాడు. సల్మాన్ అగా కెప్టెన్‌గా వ్యవహరించనున్న పాక్ టీమ్‌లో షాహిన్ షా అఫ్రిదీ, మహమ్మద్ వసీం, సల్మాన్ మీర్జా చోటు నిలుపుకున్నారు. వచ్చే నెల 9 నుంచి మొదలయ్యే ఆసియాకప్‌లో చిరకాల ప్రత్యర్థి భారత్ సహా, యూఏఈ, ఒమన్‌తో కలిసి పాక్..గ్రూపు-ఏలో బరిలోకి దిగుతున్నది.

# అలీస్సా హీలీ సెంచరీ

## భారత్ 'ఏ'పై ఆసీస్ 'ఏ' విజయం

బ్రిస్బేన్: ఆస్ట్రేలియా 'ఏ'తో ఆఖరి పోరులో భారత అమ్మాయిలు ఘోరంగా విఫలమయ్యారు. ఆదివారం జరిగిన మూడో వన్డేలో ఆసీస్ 'ఏ' 9 వికెట్ల తేడాతో టీమ్‌ఇండియాపై ఘన విజయం సాధించింది. అయితే తొలి రెండు వన్డేలు గెలిచిన భారత్ 2-1తో సిరీస్‌ను కైవసం చేసుకుంది. మ్యాచ్ విషయానికొస్తే భారత్ 'ఏ' నిర్దేశించిన 217 పరుగుల లక్ష్యాన్ని కంగారూలు ఒక వికెట్ కోల్పోయి 27.5 ఓవర్లలో 222 పరుగులు చేసింది.

ఓపెనర్, వికెట్ కీపర్ అలీస్సా హీలీ(85 బంతుల్లో 137 నాటౌట్, 23ఫోర్లు, 3సిక్స్‌లు) సూపర్ సెంచరీతో కదంతొక్కింది. పసలేని భారత బౌలింగ్‌ను చీల్చిచెండాడుతూ తన ఇన్నింగ్స్‌లో 23 ఫోర్లు, 3 భారీ సిక్స్‌లతో విరుచుకుపడింది.

తహిలా విల్సన్(59)తో కలిసి తొలి వికెట్‌కు 137 పరుగులు జోడించిన హీలీ..రాచెల్ తియాన్మెన్(21 నాటౌట్)తో కలిసి జట్టును గెలుపు తీరాలకు చేర్చింది. రాధా యాదవ్‌కు ఏకైక వికెట్ దక్కింది. తొలుత షఫాలీ వర్మ(52), యస్తికా భాటియా(42) రాణించడంతో భారత్ 'ఏ' 47.4 ఓవర్లలో 216 పరుగులకు ఆలౌటైంది. మెక్‌గ్రాత్(3/40)కు మూడు వికెట్లు దక్కగా, జింగర్, హేవర్డ్, లీయార్డ్ రెండేసి వికెట్లు తీశారు.



# నేటి నుంచి బుచ్చిబాబు టోర్నీ..
# బరిలో 16 జట్లు





చెన్నై: దేశవాళీ సీజన్ ప్రారంభానికి రంగం సిద్ధమైంది. ఇప్పటికే 2025-26 షెడ్యూల్ ఖరారు కాగా, సోమవారం నుంచి బుచ్చిబాబు టోర్నీకి తెరలేవనుంది. తమిళనాడు క్రికెట్ అసోసియేషన్(టీఎన్‌సీఏ) ఆధ్వర్యంలో ఈనెల 18 నుంచి సెప్టెంబర్ 9 వరకు వివిధ వేదికల్లో బుచ్చిబాబు టోర్నీ మ్యాచ్‌లు జరుగుతాయి. టోర్నీలో మొత్తం 16 జట్లు నాలుగు గ్రూపులుగా విడిపోయి ఒక్కోసారి తలపడుతాయి. ప్రతీ గ్రూపులో టాప్‌లో నిలిచిన నాలుగు జట్లు నేరుగా సెమీఫైనల్లోకి ప్రవేశిస్తాయి. సెప్టెంబర్ 9న టోర్నీ ఫైనల్ జరుగుతుంది. రానున్న సిరీస్‌లను దృష్టిలో పెట్టుకుని జాతీయ జట్టులో చోటు ఆశిస్తున్న రుతురాజ్ , సర్ఫరాజ్‌ఖాన్, ఆయూశ్ మాత్రె తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు.

# సిన్నర్ x అల్కరాజ్..

## సిన్సినాటి టోర్నీ ఫైనల్






సిన్సినాటి: యూఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్‌కు సన్నాహకంగా సాగుతున్న సిన్సినాటి టోర్నీలో వరల్డ్ నంబర్‌వన్ జానిక్ సిన్నర్ ఫైనల్లోకి దూసుకెళ్లాడు. ఆదివారం జరిగిన పురుషుల సింగిల్స్ సెమీఫైనల్లో డిఫెండింగ్ చాంపియన్ సిన్నర్ 7-6(7-4), 6-2తో టెరెన్స్ అట్మెనె(ఫ్రాన్స్)పై అలవోక విజయం సాధించాడు. పూర్తి ఏకపక్షంగా సాగిన పోరులో సిన్నర్ పూర్తి ఆధిపత్యం ప్రదర్శించాడు. తొలి సెట్‌ను టైబ్రేక్‌లో దక్కించుకున్న సిన్నర్..మలిసెట్‌లో 6-2తో ప్రత్యర్థిని మట్టికరిపించాడు. 86 నిమిషాల పాటు సాగిన పోరులో సిన్నర్ 91 శాతం ఫస్ట్‌సర్వ్ ద్వారానే పాయింట్లు కొల్లగొట్టాడు. దీనికి తోడు ఐదింటిలో రెండింటిని బ్రేక్ పాయింట్లుగా మలుచుకున్నాడు. మ్యాచ్ ముగిసిన తర్వాత బర్త్‌డే బాయ్ సిన్నర్ మాట్లాడుతూ ప్రతీసారి కొత్తవారితో ఆడేటప్పుడు కష్టంగా ఉంటుందంటూ వ్యాఖ్యానించాడు. మరో సెమీస్‌లో స్పెయిన్ నయాబుల్ కార్లోస్ అల్కరాజ్ 6-4, 6-3తో అలెగ్జాండర్ జ్వెరెవ్ (జర్మనీ)పై అద్భుత విజయం సాధించాడు. మహిళల సింగిల్స్ సెమీస్‌లో రిబకినా, స్వియాటెక్ ముఖాముఖి తలపడనున్నారు.

# రన్నరప్ అనాహత్

బెగా(ఆస్ట్రేలియా): ఎన్‌ఎస్‌డబ్ల్యూ స్క్వాష్ బెగా ఓపెన్‌లో భారత యువ ప్లేయర్ అనాహత్ సింగ్ రన్నరప్‌గా నిలిచింది. ఆదివారం జరిగిన టోర్నీ మహిళల సింగిల్స్ ఫైనల్ సందర్భంగా గాయపడ్డ అనాహత్ అర్ధాంతరంగా తప్పుకోవాల్సి వచ్చింది. ఈజిప్టుకు చెందిన రెండో సీడ్ హబిబా హనీతో తుది పోరులో 1-2తో(9-11, 11-5, 11-8, 10-4)తో వెనుకంజలో ఉన్న క్రమంలో అనాహత్ గాయం బారిన పడింది.




వరల్డ్ ఈవెంట్స్ ఫైనల్లో తొలిసారి బరిలోకి దిగిన అనాహత్ తొలి గేమ్‌ను 11-9తో కైవసం చేసుకుని దూకుడు మీద కనిపించింది. అయితే ఒక్కసారిగా పుంజుకున్న హనీ 11-5, 11-8తో రెండు గేమ్‌లు కైవసం చేసుకుంది. ఫైనల్‌కు ముందు జరిగిన వేర్వేరు గేముల్లో ఈ 17 ఏండ్ల యువ ప్లేయర్ అద్భుత ప్రదర్శన కనబరిచింది.




## నిధి అగర్వాల్.. రాజాసాబ్ 'సర్ప్రైజ్' చూశారా?

టాలీవుడ్ లో టాలెంటెడ్, ప్రామిసింగ్ హీరోయిన్స్ లిస్టులో అందాల భామ నిధి అగర్వాల్ కచ్చితంగా ఉంటుందని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. సవ్యసాచి మూవీతో తెలుగు సినీ ఇండస్ట్రీలోకి వచ్చిన అమ్మడు.. ఇస్మార్ట్ శంకర్ సినిమాతో సూపర్ హిట్ అందుకుంది. రీసెంట్ గా హరిహర వీరమల్లు మూవీతో సందడి చేసింది నిధి. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ లీడ్ రోల్ లో నటించిన వీరమల్లు కోసం ఐదేళ్లపాటు డేట్స్ కేటాయించింది. కానీ అనుకున్న స్థాయిలో రిజల్ట్ అందుకోని నిధి అగర్వాల్.. ఇప్పుడు రాజా సాబ్ పైనే తన ఆశలన్నీ పెట్టుకుంది. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, స్టార్ డైరెక్టర్ మారుతి కాంబోలో హారర్ కామెడీ డ్రామాగా ఆ మూవీ రెడీ అవుతోంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిభొట్ల నిర్మిస్తున్న రాజా సాబ్ లో ముగ్గురు హీరోయిన్స్ నటిస్తున్నారు. నిధి అగర్వాల్ తో పాటు రిద్ధి కుమార్, మాళవిక మోహనన్ సందడి చేయనున్నారు. ఆ ముగ్గురూ రీసెంట్ గా మేకర్స్ రిలీజ్ చేసిన టీజర్ లో సందడి చేశారు. అందులో నిధి చాలా అందంగా కనిపించారు. ఇప్పుడు మేకర్స్ మరో సర్ప్రైజ్ ఇచ్చారు. నిధి అగర్వాల్ పుట్టినరోజు సందర్భంగా విషెస్ చెబుతూ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. రాజా సాబ్ టీమ్ అందమైన, ప్రతిభావంతులైన నిధి ప్రత్యేక రోజు జరుపుకుంటుందని తెలిపారు. ఆమె పాత్ర కథకు తగ్గ విధంగా క్రియేట్ చేశామని చెప్పారు. హ్యాపీ బర్త్ డే నిధి అంటూ రాసుకొచ్చారు. అయితే పోస్టర్ లో నిధి అగర్వాల్ చాలా కూల్ గా కనిపించారు. వైట్ కలర్ ఔట్ ఫిట్ లో ఉన్న ఆమె.. క్యాండిల్స్ దగ్గర నిల్చుని ప్రేయర్ చేస్తున్నారు. నవ్వుతూ.. ఏదో చూస్తూ.. హ్యాపీ మూడ్ లో ఉన్నట్లు కనిపిస్తున్నారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో నిధి అగర్వాల్ కొత్త పోస్టర్ ఫుల్ వైరల్ గా మారింది. నెట్టింట తెగ చక్కర్లు కొడుతోంది.



## క్రేజీ ప్రాజెక్టులను లైన్ లో పెట్టిన
# మాస్ మహారాజ్

జయాపజయాలతో సంబంధం లేకుండా మాస్ మహారాజ్ రవితేజ వరుసపెట్టి సినిమాలను చేస్తూ కెరీర్లో ముందుకెళ్తున్నారు. వాస్తవానికి రవితేజ- భాను భోగవరపు కాంబినేషన్ లో తెరకెక్కిన మాస్ జాతర సినిమా ఆగస్ట్ 27న రిలీజ్ అవాల్సింది కానీ ఇప్పుడా సినిమా ఆగస్ట్ నుంచి వాయిదా పడిందని తెలుస్తోంది. కొత్త రిలీజ్ డేట్ ను మేకర్స్ త్వరలోనే అనౌన్స్ చేయనున్నట్టు సమాచారం. ప్రస్తుతం కిషోర్ తిరుమల దర్శకత్వంలో ఓ ఫ్యామిలీ ఎంటర్టైనర్ ను చేస్తున్న రవితేజ ఈ ఇయర్ ఎండింగ్ కు ఆ సినిమా షూటింగ్ ను పూర్తి చేయనున్నారు. కిషోర్ తిరుమల సినిమా తర్వాత రవితేజ నెక్ట్స్ ఇయర్ స్టార్టింగ్ లో ఓ రెండు కొత్త సినిమాలను లైన్ లో పెట్టినట్టు తెలుస్తోంది. తాజా సమాచారం ప్రకారం రవితేజ నిన్ను కోరి, మజిలీ ఫేమ్ శివ నిర్వాణ దర్శకత్వంలో ఓ సినిమా చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలుస్తోంది. ఖుషి సినిమా ఫ్లాపవడంతో శివ నిర్వాణ తన తర్వాతి సినిమా హీరో విషయంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మొత్తానికి తన కథతో మాస్ మహారాజ్ ను మెప్పించిన శివ, ఈ ప్రాజెక్టును మైత్రీ మూవీ మేకర్స్ లో చేయనున్నట్టు తెలుస్తోంది. యాక్షన్ థ్రిల్లర్ గా ఈ సినిమా తెరకెక్కనుందని, వచ్చే ఏడాది ప్రారంభంలో ఈ సినిమా షూటింగ్ మొదలవనుండగా, త్వరలోనే దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడనుంది. శివ నిర్వాణ సినిమాతో పాటూ రవితేజ మరో సినిమాను కూడా లైన్ లో పెట్టారని తెలుస్తోంది. యంగ్ డైరెక్టర్ సందీప్ రాజ్ తో రవితేజ ఓ ఇంట్రెస్టింగ్ మూవీ చేయడానికి ఒప్పుకున్నారట. కలర్ ఫోటో ఫేమ్ సందీప్ రాజ్ తో రవితేజ సినిమా గత కొంత కాలంగా చర్చల్లో ఉండగా ఇప్పుడు ఆ సినిమా ఓకే అయినట్టు తెలుస్తోంది. వచ్చే ఏడాది మధ్యలో ఈ సినిమాను సెట్స్ పైకి తీసుకెళ్లనున్నారని, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఈ సినిమాను నిర్మించనుందని సమాచారం. రవితేజ ఈ రెండు సినిమాలనూ నెక్ట్స్ ఇయర్ లోనే పూర్తి చేసి ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు.



## జాన్వి ఆశలన్నీ దాని మీదే..!

శ్రీదేవి తనయురాలు జాన్వి కపూర్ ఇప్పటికే బాలీవుడ్ లో తన హవా కొనసాగిస్తుంది. ఐతే తన తల్లి లానే సౌత్ లో కూడా తన సత్తా చాటాలని చూస్తుంది అమ్మడు. ఈ క్రమంలోనే ఎన్టీఆర్ దేవరతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది జాన్వి. కొరటాల శివ డైరెక్షన్ లో తెరకెక్కిన ఆ సినిమాలో జాన్వి కపూర్ తంగం పాత్రలో నటించింది. సినిమాలో ఆమెకు ఉన్నవి చాలా తక్కువ సీన్స్. అందులోనే ఆమె గ్లామర్ షో తో మెప్పించింది. దేవర 1 కాదు దేవర 2 లో ఆమెకు మంచి స్కోప్ ఉందని టాక్. ఐతే ఇప్పుడు పరిస్తితి చూస్తుంటే దేవర 2 దాదాపు క్యాన్సిల్ చేశారనే అంటున్నారు. దేవర 1 రిజల్ట్ కూడా ఆశించిన స్థాయిలో లేదు కాబట్టి దేవర 2 దాదాపు అటకెక్కించారని తెలుస్తుంది. ఐతే దేవర 2 మీద చాలా హోప్స్ పెట్టుకుంది జాన్వి. ఇప్పుడు అది క్యాన్సిల్ అయ్యింది. ఇక ప్రస్తుతం అమ్మడు చరణ్ తో పెద్ది సినిమా చేస్తుంది. ప్రస్తుతం ఆమెకున్న ఆప్షన్ అదొక్కటే. బుచ్చి బాబు సన డైరెక్షన్ లో తెరకెక్కుతున్న పెద్ది సినిమాపై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. దేవర తో టాలీవుడ్ లో స్టార్ రేంజ్ కి వెళ్లాలని అనుకున్న జాన్వి ఆశలు నెరవేరలేదు. అందుకే నెక్ట్స్ చేస్తున్న పెద్ది సినిమా మీద అమ్మడు అంచనాలు పెట్టుకుంది. ఎలాగు బుచ్చి బాబు ఉప్పెనలో హీరోయిన్ రోల్ ని బాగా రాసుకున్నాడు. పెద్ది కమర్షియల్ సినిమా అయినా కూడా జాన్వికి తగిన ప్రాధాన్యత ఉంటుందట. సో జాన్వి కపూర్ పెద్దినే తన లక్కీ మూవీగా భావిస్తుంది. తెలుగులో పెద్ది తర్వాత ఇంకా చాలా ప్లాన్స్ తోనే ఉందట అమ్మడు. అటు తమిళ్ లో కూడా సినిమాలు చేయాలని ఇంట్రెస్ట్ చూపిస్తుంది. ఐతే తమిళ్ మేకర్స్ మాత్రం జాన్విని తీసుకోవట్లేదు. జాన్వి కపూర్ అటు బాలీవుడ్ లో కూడా మంచి రోల్స్ చేయాలని చూస్తుంది. బీ టౌన్ ఆడియన్స్ ని తన గ్లామర్ తో ఆల్రెడీ బుట్టలో వేసుకున్న జాన్వి కపూర్ ఇక మీదట పర్ఫార్మెన్స్ స్కోప్ ఉన్న రోల్స్ కూడా చేసి మెప్పించాలని చూస్తుంది. సౌత్ లో పెద్ది తర్వాత మళ్లీ వం-ˆస ఛాన్స్ లు ఆశిస్తున్న అమ్మడు అటు నార్త్, సౌత్ అనే తేడా లేకుండా అందరినీ ఆకట్టుకోవాలని చూస్తుంది.



## అర్జున్ రెడ్డి బ్యూటీకి స్టార్ హీరో సినిమాలో ఛాన్స్

టాలీవుడ్ లో అర్జున్ రెడ్డి సినిమా చేసిన హంగామా అంతా ఇంతా కాదనేది మళ్లీ ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. పెద్దగా అంచనాల్లేకుండా వచ్చిన అర్జున్ రెడ్డి రిలీజ్ తర్వాత సంచలనాల్ని సృష్టించింది. హీరోగా విజయ్ కెరీర్ ను ఈ సినిమా మలుపు తిప్పింది. అర్జున్ రెడ్డి సక్సెస్ తో డైరెక్టర్ గా సందీప్ రెడ్డి వంగా మంచి పేరు తెచ్చుకోగా, విజయ్ టైర్2 హీరోల లిస్ట్ లోకి అడుగుపెట్టాడు. ఒక్కమాటలో చెప్పాలంటే అర్జున్ రెడ్డి సినిమాకు వర్క్ చేసిన ప్రతీ ఒక్కరి జీవితాలను ఆ సినిమా మార్చేసింది. కానీ ఆ సినిమాతో వచ్చిన క్రేజ్ ను హీరోయిన్ షాలినీ పాండే మాత్రం కంటిన్యూ చేయలేకపోయింది. అర్జున్ రెడ్డి సినిమాలో ప్రీతిగా నటించి తన యాక్టింగ్ తో అందరినీ మెప్పించిన షాలినీకి ఆ సినిమా తర్వాత అవకాశాలైతే చాలానే వచ్చాయి కానీ స్టోరీ సెలెక్షన్ లో జరిగిన పొరపాట్ల వల్ల అవేమీ అమ్మడికి స్టార్ స్టేటస్ ను తెచ్చిపెట్టలేకపోయాయి. ఆ తర్వాత షాలినీ బాలీవుడ్ లో కూడా పలు సినిమాలు చేసింది. కానీ అక్కడ కూడా అమ్మడికి అదృష్టం కలిసి రాలేదు. గతేడాది ఆమిర్ ఖాన్ కొడుకు జునైద్ ఖాన్ తో కలిసి మహారాజ్ అనే ఓటీటీ ఫిల్మ్ చేస్తే అది కూడా షాలినీకి నిరాశనే మిగిల్చింది. దీంతో షాలినీ ప్రస్తుతం ఓ సాలిడ్ కంబ్యాక్ కోసం వెయిట్ చేస్తోంది. ఈ నేపథ్యంలోనే షాలినీకి ఓ స్టార్ హీరో సినిమాలో ఛాన్స్ దక్కిందని తెలుస్తోంది. కోలీవుడ్ హీరో ధనుష్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కుతున్న తమిళ మూవీ ఇడ్లీ కడై సినిమాలో షాలినీ ఛాన్స్ కొట్టేసిందని సమాచారం. అయితే ఆ సినిమాలో షాలినీ హీరోయిన్ గా నటిస్తుందని ముందు అన్నారు కానీ అందులో ఏ మాత్రం నిజం లేదట. ఇడ్లీకడై సినిమాలో షాలినీ ధనుష్ కు చెల్లిగా కనిపించనుందని, చెల్లి క్యారెక్టరే అయినా కథలో ఆ పాత్ర చాలా కీలకంగా ఉంటుందంటున్నారు.

Printed, Published and Owned by : GUNDAGONI LINGAIAH and Printed at MANASA PRINTERS, H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001 . and Published at Manasa Publication H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001. Editor: GUNDAGONI LINGAIAH RNI.No. TELTEL/2013/58044. Cell : 9848457689. gundagoni@gmail.com CEO: KANDHULA VENKATARAMANA